RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 449 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 30 జూలై 2025 | వెల : 4/-






# నయా ప్లాన్

- బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట
- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ.. రంగంలోకి కేసీఆర్
- ఆగస్టు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్
- ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం

హైదరాబాద్

బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ బీసీ నేతలతో కలిసి ఢిల్లీలో రాష్ట్రపతిని కలవడానికి నయా ప్లాన్ చేశారు. ఆగస్టు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. కరీంనగర్ సభ వేదికగా బీసీ రిజర్వేషన్లకు తాము అనుకూలంగా ఉన్నామనే స్పష్టమైన ప్రకటన ఇవ్వాడానికి బీఆర్ఎస్ హై కమాండ్ ఓ కార్యాచరణ రూపొందించింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు - మిగతా3లో



## ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముమూర్తం కావాలా ఏంటి?

- ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం
- ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్
- మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు
- ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది.
- ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు
- కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి.. మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది
- పాక్ బిత్తర పోయింది.. మన దేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు
- ముమూర్తం కావాలా ఏంటి?

## కాలుష్యరహితంగా హైదరాబాద్

- హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం
- వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు
- మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి




హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. హైదరా బాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులని ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు.



## బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం

- ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రిజివిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నది
- ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుంది
- ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదు



## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే

- భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు.
- మన సైనికుల్ని యుద్ధానికి పంపి.. వారి చేతులు కట్టేశారు: రాహుల్
- భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు
- ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్నించడం లేదు
- ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు.

## 'రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోంది'

- బీజేపీలో చేరేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారు
- నాతో కొంతమంది కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతున్నారు
- పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఉనికిని కోల్పోతుంది
- తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తూనే ముస్లింలకు 10 శాతం ఇవ్వడం న్యాయం కాదు



ఖమ్మం

దేశం కోసం, రైతుల కోసం పని చేసే పార్టీ బీజేపీ అని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా బీజేపీ అడ్డా కాబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం పర్యటనలో ఉన్న ఆయన మాట్లాడుతూ.. ' బీజేపీలో చేరేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారు. నాతో కొంతమంది కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఉనికిని కోల్పోతుంది. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తూనే ముస్లింలకు 10 శాతం ఇవ్వడం న్యాయం కాదు. - మిగతా3లో



## 18 ఏండ్ల తర్వాత.. జులై నెలలోనే సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

- జులై నెలలోనే 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం 18 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి
- ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో.. ఆ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు
- ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 586.60 అడుగులు

# ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముమూర్తం కావాలా ఏంటి?

**న్యూఢిల్లీ:** రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపుతో భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ఇతర ఎంపీలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు చెప్పలేదని స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై కొనసాగుతున్న చర్చలో ప్రధాని మోదీ మాట్లాడారు.

ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చపై మోదీ మాట్లాడుతూ.. ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం. ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్. మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది. ఉగ్రస్థావరాలను మనసైన్యం నేలమట్టం చేసింది. 140కోట్ల మంది భారతీయులు నాపై నమ్మకం ఉంచారు. సైన్యం వెనుక దేశ ఉంది. మతం కోణంలో పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. శత్రువుకు ఊహకు అందని విధంగా శిక్ష విధించాం. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.



### పాక్ బిత్తర పోయింది

'పహల్గాం ఉగ్రదాడికి ప్రతీ కారం తీర్చుకుంటామని చెప్పాం.. చేసి చూపించాం. పాక్‌లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్‌లోని ఉగ్రవాదుల హెడ్ క్వార్టర్స్‌ను కూల్చేశాం. కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగపెట్టిమరీ మట్టిలో కలిపాం. పథకం ప్రకారం ఆపరేషన్ సిందూర్. భారత్ ప్రతీకార చర్యలను చూసి పాక్ బిత్తర పోయింది. ఆపరేషన్ సిందూర్ ముందు పాక్ తేలిపోయింది.ఆపరేషన్ సిందూర్ ముందుకు బ్లాక్ మెయిల్స్ పనిచేయవని చూపించాం' అని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి

56 ఇంచ్‌ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్ నాపై విమర్శలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుంది. ప్రపంచం మొత్తం కాంగ్రెస్‌ను కాదు.. దేశాన్ని సపోర్ట్ చేసింది. కాంగ్రెస్ హెడ్‌లైన్స్‌లో ఉండొచ్చు కానీ.. ప్రజల హృదయాల్లో నిలవలేదు.

### మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది

ఉగ్రవాదానికి ఊతం ఇస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌కు బదులిచ్చాం.మనం చేసిన దాడులనుంచి పాక్ ఎయిర్ బేస్‌లు ఇంకా కోలుకోలేదు. ఆపరేషన్ సిందూర్‌లో మన ఎయిర్‌ఫోర్స్ 100శాతం విజయం సాధించాయి. సిందూ నుంచి సిందూర్ వరకు పరాక్రమాన్ని ప్రదర్శించాం. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది.

### పాక్ ప్రాధేయపడింది

ఉగ్రవాదులతో పాకిస్తాన్ బంధం బహిరంగ రహస్యమే. ఉగ్రవాదాన్ని అణిచి వేయడమే భారత్ లక్ష్యం. మన మిస్సైల్స్ పాక్ మూల మూలల్లోకి చొచ్చుకుని వెళ్లాయి. మనం ఆపరేషన్ సిందూర్‌తో స్పందిస్తామని పాక్ కలలో కూడా ఊహించలేదు. ఆపరేషన్ సిందూర్‌తో సైనికులు పాక్ ఉగ్రవాదుల్ని చీల్చి చెండాడారు. ఇక చాలు అంటూ డీజీఎంవో సమావేశంలో పాక్ ప్రాధేయపడింది. మన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. దయచేసి ఇంక దాడులు ఆపండి అంటూ ప్రాధేయపడింది.

### ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు

ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు మాకు ఫోన్ చేయలేదు. మే9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాకు ఫోన్ చేశారు.నేను బిజీగా ఉన్నాను. వాన్స్ చాలాసార్లు నాకు ఫోన్ చేశారు. పాక్ భారత్‌పై భారీ ఎత్తున మిస్సైళ్లతో దాడి చేయబోతోందని వాన్స్ నాకు చెప్పాడు. పాక్ దాడి చేస్తే తిప్పి కొడతామని చెప్పాను. పాక్ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది. పాక్ అజెండాను ఇంపోర్ట్ చేసుకునే పనిలో కాంగ్రెస్ ఉంది. ఆపరేషన్ సిందూర్ దాడి తాలూకా ఫొటోలు కావాలని కాంగ్రెస్ అడుగుతోంది. పాక్ మళ్లీ దుస్సహానికి పాల్పడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

### మన దేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు

అధమ్ పూర్ బేస్‌పై దాడి అంటూ పాక్ అసత్య ప్రచారాలు చేసింది. ఆ మరుసటి రోజే నేను అక్కడి వెళ్లి మన సైనికుల్ని అభినందించారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ దేశాన్నిపాలించింది. కానీ మనదేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు. పాక్ తప్పుడు వార్తల్ని కాంగ్రెస్ నేతలు ఇక్కడ ప్రచారం చేశారు. ఒక్క పాక్ మిసైల్ కూడా భారత్‌ను టచ్ చేయలేదు.

### ముమూర్తం కావాలా ఏంటి?

ఆపరేషన్ మహాదేవ్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆపరేషన్‌లో భాగంగా భారత్ సైనికులు పహల్గాం ఉగ్రవాదుల్ని హతమార్చింది. నిన్న టెర్రరిస్టులను ఎందుకు చంపారని విపక్షాలు అడిగాయి. ఎన్నిగంటలు ఆపరేషన్ మహాదేవ్ చేపట్టారని అఖిలేష్ యాదవ్ అడిగారు. ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడానికి ఏమైనా ముమూర్తం కావాలా?

### కాంగ్రెస్‌ను పీవోకేను కోల్పోయాం

కాంగ్రెస్ విధానం వల్ల పీవోకే విషయంలో భారత్ మూల్యం చెల్లించుకుంటోంది. కాంగ్రెస్ హయాంలో భారత్ పీవోకేని కోల్పోయింది. కాంగ్రెస్ వల్లే పీవోకే మనకు కాకుండా పోయింది.నెహ్రూ చేసిన తప్పులకు భారత్ ఇప్పటికీ మూల్యం చెల్లిస్తోంది.కాంగ్రెస్ వల్ల 33వేల చదరపు అడుగుల భూభాగాన్ని భారత్ కోల్పోయింది. కచ్చతీవును శ్రీలంకకు ఇందిర గిఫ్ట్‌గా ఇచ్చింది. పీవోకేను ఎప్పుడు వెనక్కి తెస్తారని అడుగుతున్నారు. పాక్‌కు నీళ్లు అప్పగించి భారత్‌లో సంకటస్థితి సృష్టించారు. సింధూ ఒప్పందం లేకుండా భారీ ప్రాజెక్ట్‌లు వచ్చేవి. నీళ్లు కాదు.. కాలువలు తవ్వేందుకు నెహ్రూ పాక్‌కు నిధులిచ్చారు. నెహ్రూ పాక్ అనుకూల విధానాలతో నిధి మనది.. నీళ్లు మనది పెత్తనం వాళ్లదా. నీళ్ల వివాదాల పరిష్కార బాధ్యతల్ని నెహ్రూ వరల్డ్ బ్యాంక్‌కు అప్పగించారు.

### టెర్రరిస్టుల ఏరివేతలో ఆ రెండు ఆపరేషన్‌లది కీలక పాత్ర

ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభ లో చేసిన ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహాదేవ్ ఆపరేషన్ సిందూర్ కీలకపాత్ర పోషించాయని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్ గురించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారని ప్రధాని మోదీ చెప్పారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారని ట్వీట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల ఆ అవకాశం చేజారిపోయిందని అమిత్ షా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పీఓకేను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వాన్ని పొందలేకపోవడానికి కూడా నెహ్రూనే కారణమని అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ నిర్ణయాలవల్లే మనకు ఇంకా భద్రతామండలిలో శాశ్వత స్థానం దక్కలేదని చెప్పారు. యూఎన్ఎస్‌సీలో శాశ్వత సభ్యత్వం కోసం మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని, మోదీ ప్రభుత్వమని అమిత్ షా వ్యాఖ్యానించారు.

# ఆహ్వానం లేకుండా పాక్‌కు వెళ్లింది ఎవరు? సీజ్ ఫైర్ నిర్ణయం ఎవరిది?

పహల్గాం ఘటన.. పూర్తిగా భద్రతా వైఫల్యమేనని, పైగా అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో మండిపడింది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా.. ఇటు లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, అటు రాజ్యసభలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొని ప్రసంగించారు. పర్యాటక ప్రాంతంలో భద్రత లేకపోవడాన్ని ప్రస్తావిస్తూ కేంద్రంపై ఆమె విమర్శలు గుప్పించారు. "ఈ అంశంపై రక్షణ శాఖ మంత్రి గంటసేపు మాట్లాడారు. అధికార కూటమి ఎంపీలు కూడా మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదంపై పోరు, జాతీయ భద్రత, చరిత్ర.. ఇలా అంశాలన్నింటిపై మాట్లాడారు. కానీ, ఒక్క విషయాన్ని వదిలేశారు. అసలు ఆ దాడి ఎందుకు?.. ఎలా జరిగింది? అనేది.. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో కుటుంబ సభ్యుల కళ్లెదుటే 26 మంది చంపారు. అసలు ఆ ఉగ్రదాడి ఎందుకు.. ఎలా జరిగిందో మాత్రం కేంద్రం చెప్పడం లేదు. కశ్మీర్‌లో ఉగ్రవాదం ముగిసిన అంకమని, అక్కడ పర్యటించాలని ప్రభుత్వాలు కోరుతున్నాయి. కానీ.. జరిగింది మరొకటి. శుభం ద్వివేదీకి వివాహమై ఆరు నెలలే అయ్యింది. ఏప్రిల్ 22వ తేదీన అందరు పర్యాటకుల్లాగే ఆ జంట విహారంలో మునిగిపోయింది. సరిగ్గా అదే సమయంలో అడవుల్లో నుంచి వచ్చిన ఉగ్రవాదులు వాళ్లపై తెగబడ్డారు. భార్య కళ్ల ముందే శుభంను చంపేశారు. గంట వ్యవధిలో మరో 25 మందిని చంపేశారు. శుభం భార్య ఐశన్య ఓ మాట చెప్పింది.. నా కళ్ల ముందే నా ప్రపంచం చీకటి అయ్యింది. ఘటన సమయంలో అక్కడ ఒక్క భద్రతా సిబ్బంది లేరు. ఈ దేశం, ఈ ప్రభుత్వం మమ్మల్ని.. మా భద్రతను గాలికి వదిలేసింది అని. ఆమె అడిగిందే నేనూ అడుగుతున్నా..

ప్రతీరోజు 1,000 నుంచి 1,500 మంది పర్యటించే ఆ ప్రాంతంలో ఒక్క సైనికుడు కూడా కాపలాగా ఎందుకు లేడు?.

వాళ్లు ప్రభుత్వాన్ని నమ్మి అక్కడికి వెళ్తే.. ఈ ప్రభుత్వం దేవుడ్ని మీద భారం వేసి వాళ్లను అలా వదిలేసిందా?.





ఉగ్రదాడికి రక్షణమంత్రి, ఇంటెలిజెన్స్ చీఫ్ బాధ్యత వహించారా? రాజీనామా చేశారా?.

అసలు పౌరుల ప్రాణాలకు బాధ్యత ఎవరిది?. ప్రధానిదా?, హోం మంత్రిదా?, రక్షణ మంత్రిదా? ఎవరిది??

సెక్యూరిటీ మాట అటుంచి కనీసం ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాట్లు కూడా చేయలేకపోయారు?.

ఇది నిఘా సంస్థ వైఫల్యం కాదా?.. అంటూ ప్రియాంక గాంధీ మండిపడ్డారు.

ఆర్మీనో, కేంద్రమో ఈ నిర్ణయం తీసుకోలేదు. అసలు సీజ్ ఫైర్ ప్రకటన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎలా చేస్తారు?. పాక్ భారత్ కాల్పుల విరమణ ఒప్పందం అసలు ఎలా జరిగింది?. దీనికి ప్రధాని మోదీ సమాధానం చెప్పాల్సిందే అని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

ఇటు రాజ్యసభలోనూ కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై విరుచుకుపడ్డారు. "పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రపంచం మొత్తం చూసింది. తమ తండ్రి తమ కళ్ల ముందే చనిపోవడం చిన్న పిల్లలు చూశారు. అసలు పర్యాటక ప్రాంతంలోకి టెస్టులు ఎలా వచ్చారు?. పహల్గాం ఉగ్రదాడి ముమ్మాటికీ భద్రతా వైఫల్యమే. దాడి జరగకుండా కేంద్రం ఎందుకు ఆపలేకపోయింది?. ఇంటెలిజెన్స్ వైఫల్యానికి బాధ్యులెవరు?.

.. పహల్గాం ఘటనలో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారు. పాకిస్తాన్‌కు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అసత్య ప్రచారాలతో ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టలేరు. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ. ఆ పార్టీకి చాలా చరిత్ర ఉంది. మేం ఎప్పుడూ పాక్‌కు సపోర్ట్ చేయలేదు. ఆహ్వానించకుండా పాక్‌కు వెళ్లడం సిగ్గుచేటు. మాపై నిందలు వేస్తూ.. పాక్ నేతలను కౌగిలించుకుంటారు. మీరు తప్పు చేసి మాపై అసత్య ప్రచారాలు చేస్తారా?. ఇదేనా మీ దేశ భక్తి. కాంగ్రెస్‌ను నిందిస్తూ ఎంత కాలం బతుకాలనుకుంటున్నారు?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువ అయ్యాయా? పహల్గాం ఘటన తర్వాత జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌లో ప్రధాని ఎందుకు లేరు?. బీహార్ ఎన్నికల ప్రచారంలో ఎలా పాల్గొన్నారు?. ప్రధానికి దేశ భద్రత కంటే ఎన్నికల ర్యాలీలే ఎక్కువయ్యాయా?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువయ్యాయా?" అని ఖర్గే ధ్వజమెత్తారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్-భారత్ కాల్పుల విరమణను భారత విదేశాంగ శాఖ మంత్రో, ప్రధానినో, లేకుంటే రక్షణ మంత్రినో ప్రకటించలేదు. ఎక్కడో వాషింగ్టన్ నుంచి ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విమరణ తన విజయమేనని ట్రంప్ ఇప్పటిదాకా 29సార్లు ప్రకటించుకున్నారు. ఈ నా ప్రసంగం ముగిసేలోపు ఆయన మరోసారి ప్రకటించుకుంటే 30వ సారి అవుతుంది. అయినా ఆ నిజాన్ని కేంద్రం ఎందుకు ఒప్పుకోవడం లేదు అని ఖర్గే ఎద్దేవా చేశారు.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం




కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్ ఓటర్ల జాబితా ను సవరిస్తోంది. అయితే ఈ సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, ఓటు నిలుపుకోవడం కోసం, కొత్తగా ఓటు హక్కు కోసం పౌరులు చూపించాల్సిన డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ కార్డులను చేర్చలేదని పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది.ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రిజవిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నదని, ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదని వ్యాఖ్యానించింది. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టంచేసింది. బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారిస్తామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనుందని, పాత జాబితాలో ఉన్న అనేక మంది ఓటర్లను ఈ జాబితా నుంచి తొలగించారని, దాంతో వారంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని పిటిషనర్‌లు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. దానిపై కోర్టు స్పందిస్తూ.. సవరించిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతో సహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్‌లకు సూచించింది. మీరు భయపడుతున్నట్లుగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగితే వెంటనే తాము జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. జాబితాలో అవకతవకలు ఉంటే ఆగస్టు 8లోగా పిటిషనర్‌లు తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ధర్మాసనం సూచించింది. అదేవిధంగా వెరిఫికేషన్ డాక్యుమెంట్ల లిస్టులో ఆధార్‌కార్డుకు, ఓటర్ ఐడీకి చోటు కల్పించాలని ఈసీని ఆదేశించింది.

## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ అంశానికి సంబంధించి పార్లమెంట్‌లో వాడివేడి మాటల యుద్ధం జరుగుతోంది. ఆపరేషన్ సింధూర్ చర్చలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ అటు రాజ్యసభ, ఇటు లోక్‌సభ వేదికగా ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీలు తమ మాటలతో కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడగా, ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సైతం ఆపరేషన్ సిందూర్‌పై ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. మన సైనికుల్ని యుద్ధానికి పంపి వారి చేతుల్ని కేంద్ర ప్రభుత్వం కట్టేసిందని మండిపడ్డారు. అందుకే మన యుద్ధ విమానాలు కూలాయన్నారు. రాహుల్ ప్రసంగిస్తూ.. ' భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు. ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్ని?ంచడం లేదు?, ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు. భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు. తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే. పహల్గామ్ సూత్రధారి పాక్ ఆర్మీ చీఫ్ మునీర్. మరి ట్రంప్‌తో కలిసి మునీర్ లంచ్ చేస్తారు. ఆయన్ని ట్రంప్ ఆహ్వానిస్తారు. ట్రంప్-మునీర్‌ల లంచ్ విషయాన్ని మోదీ ఎందకు ఖండించలేదు?, జై శంకర్ విదేశాంగ విధానం ఫెయిల్ అయ్యింది' అని రాహుల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్దాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదో ఒక రోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు. కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మరో వైపు లోక్‌సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

# సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి



**ఖమ్మం :** తెలంగాణలో భారీ వర్షాల కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పడిపోయింది. ఫలితంగా విద్యుత్? కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఆటంకం ఏర్పడింది. నిల్వలు పడిపోయాయి. తెలంగాణవ్యాప్తంగాగత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. దీని కారణంగా అనేక చోట్ల జనజీవనం స్తంభించింది. కాగా భారీ వర్షాల ప్రభావం సింగరేణికార్యకలాపాలపైనా పడింది. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి భారీ స్థాయిలో పడిపోయింది. వాస్తవానికి రోజుకు 2.20లక్షల బొగ్గు డిమాండ్? ఉండగా, వర్షాల కారణంగా సగటున లక్షన్నర టన్నుల కన్నా తక్కువ ఉత్పత్తి జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మరీ ముఖ్యంగా ఈ బొగ్గును థర్మల్? విద్యుత్? కేంద్రాలతో పాటు అనేక పరిశ్రమలకు సరఫరా చేయాల్సి ఉండటంతో, ఆయా చోట్ల కొరత ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది.నిబంధనల ప్రకారం ప్రతి థర్మల్? కేంద్రంలో కనీసం 22 రోజులకు సరిపడా స్టోరేజీ ఉండాలి. కానీ భద్రాద్రి విద్యుత్? ప్లాంటులో ప్రస్తుతం, కేవలం 14 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నట్టు సమాచారంఇంకా చెప్పాలంటే, ఇలా 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు లేని ప్లాంట్?లను రెడ్? లిస్ట్?లో పెడతారు. మరోవైపు ఈ బొగ్గు ఉత్పత్తి కొరత తెలంగాణ మాత్రమే కాదు, ఏపీతో పాటు దేశవ్యాప్తంగా అనేక విద్యుత్? కేంద్రాలు ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్?లోని రాయలసీమ విద్యుత్? కేంద్రం, తెలంగాణలోని భద్రాద్రి సహా దేశంలోని 13 ప్లాంటులకు బొగ్గు కొరత కనిపిస్తున్నట్టు పలు నివేదికలు చెబుతున్నాయి.దేశీయంగా ఉత్పత్తి పడిపోవడంతో పాటు విదేశాల నుంచి దిగుమతి కావాల్సిన బొగ్గులో కూడా జాప్యం కనిపిస్తుండటంతో నిల్వలు మరింత పడిపోయినట్టు కేంద్ర విద్యుత్? మండలి వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్?లోని విద్యుత్? ప్లాంట్లకు బొగ్గు ఇంకా అందాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.దేశంలోని 184 థర్మల్? ప్లాంట్లకు ఎప్పటికప్పుడు బొగ్గును సరఫరా చేయాలి. వీటికి 2.15లక్షల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్?, తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ్? బెంగాల్?లోని థర్మల్? ప్లాంట్లలో ప్రస్తుతం కొరత ఎక్కువగా కనిపిస్తోంది. ఉపశమనం కలిగించే విషయం ఏంటంటే.. ఉత్తర భారతంలో ఉన్న ప్లాంట్లలో బొగ్గు కొరత పరిస్థితులు ఇంకా కనిపించలేదు.కోల్? ఇండియా గనుల నుంచి బొగ్గు సరఫరా నిత్యం జరుగుతోంది. ఉత్తరాదిన వర్షాల ప్రభావం ఉన్నప్పటికీ ఎలాంటి ఆటంకాలు లేవు.

# ఎయిర్ పోర్టు పనుల్లో ముందడుగు



**వరంగల్ :** వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల్లో భాగంలో రాష్ట్ర సర్కార్ మరో ముందడుగు వేసింది. ఈ నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా అవసరమైన భూసేకరణకు రూ.205 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది.ఈ నిధులను ముఖ్యంగా భూసేకరణంతో పాటు ఇతర అనుమతుల కోసం ఖర్చు చేయనున్నారు. ఎయిర్‌పోర్టు పరిధిలో ఇప్పటికే 696 ఎకరాల భూమి ఉన్న సంగతి తెలిసిందే. అయితే బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అభివృద్ధిలో భాగంగా మరో 253 ఎకరాల భూమి కావాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కోరుతోంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం చాలా రోజులుగా కసరత్తు చేసింది. ఇందులో భాగంగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన భూములను గుర్తించింది.అదనంగా కోరిన 253 ఎకరాల భూమిలో రన్‌వే విస్తరణ కోసం టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ, నేవిగేషనల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇన్‌స్టలేషన్ విభాగాల పనులు చేపట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం తాజాగా ఇచ్చిన నిధులతో భూములు కోల్పోయిన రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేయనున్నారు.వరంగల్ లోని మామునూరు విమానాశ్రయం చాలా ఏళ్ల క్రితం మూసివేతకు గురైన విషయం తెలిసిందే. దాని పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇప్పటికే ఈ విమానాశ్రయ పరిధిలో 696 ఎకరాల భూమి ఉండగా?. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అదనంగా 253 ఎకరాలు అవసరమని మార్చి నెలలో గుర్తించింది. ఈ ప్రక్రియను కూడా శరవేగంగా పూర్తి చేసే దిశగా సర్కార్ అడుగులు వేసింది. అయితే పరిహారం విషయంలో రైతుల ఆందోళనల నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియ కాస్త ఆలస్యమైంది.ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నిధులతో మిగతా భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. 30 నెలల్లో టెర్మినల్స్, రన్వే విస్తరణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు సమీపంలో ఉన్న ఈ విమానాశ్రయం పరిశ్రమల విస్తరణకు, రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వరంగల్ విమానాశ్రయం రాకతో.. జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే అవకాశం ఉంది. అంతేకాకుండా ఉపాధి అవకాశాలు మెరగయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. మెరుగైన విమాన ప్రయాణ సౌకర్యాలు వాణిజ్యం, పర్యాటకాన్ని పెంచుతాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి



**రంగారెడ్డి :** అభివృద్ధిలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న నగరం హైదరాబాద్. అనేక మందికి ఉపాధి కేంద్రంగా మారింది. దేశ విదేశాల నుంచి ప్రజలు, ఉద్యోగులు, కూలీలు ఉపాధి నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. పర్యాటకంగా కూడా నగరానికి గుర్తింపు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తోంది. మరోవైపు కేంద్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరిస్తోంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సిగలోకి మరో నగ అలంకరించబోతోంది. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి విజయం తర్వాత, మీర్ ఆలం చెరువుపై రెండో కేబుల్?స్టేడ్ బ్రిడ్జి నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ వంతెన నగర రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే కాక, ఆర్థిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపును తీసుకొస్తుందని భావిస్తున్నారు.కొత్త కేబుల్?స్టేడ్ బ్రిడ్జి హైదరాబాద్‌లోని మీర్ ఆలం చెరువుపై నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అక్కడే ఎందుకు అంటే.. ఇది చింతల్‌మెట్ రోడ్‌ను బెంగళూరు నేషనల్ హైవేతో అనుసంధానిస్తుంది. ఈ వంతెన ఓల్డ్ సిటీలోని బహదూర్‌పురా ప్రాంతంలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడానికి రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటోంది. అంచనా వ్యయం సుమారు రూ.363 కోట్లుగా ఉండగా, వంతెన మొత్తం పొడవు 2.65 కిలోమీటర్లు, ఇందులో ప్రధాన వంతెన, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంప్‌లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌ను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ఒక కీలక దశ.మీర్ ఆలం చెరువు కేబుల్ బ్రిడ్జి నాలుగు లేన్‌ల హై?లెవల్ వంతెనగా రూపొందించబడుతుంది, ఇది రవాణా సౌలభ్యంతోపాటు చూడడానికి ఆకర్షణగా కూడా ఉంటుంది. ఈ వంతెన డిజైన్‌లో దుర్గం చెరువు వంతెన లాంటి ఎక్స్‌ట్రాడోస్డ్ కేబుల్?స్టేడ్ సాంకేతికతను అనుసరించే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో రంగురంగుల లైటింగ్, ఆధునిక డిజైన్‌తో ఈ వంతెన నగరంలోని పర్యాటక ఆకర్షణలకు మరో మణిహారంగా మారనుంది. నాలుగు లేన్‌ల డిజైన్ రద్దీని తగ్గించి, సమర్థవంతమైన రవాణాను సాధ్యం చేస్తుంది. తక్కువ పిల్లర్లతో నిర్మాణం జరిగేలా రూపొందించబడి, చెరువు పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. వంతెన చుట్టూ వినోద కేంద్రాలు, వాణిజ్య కార్యకలాపాల అభివృద్ధికి ఊతం ఇస్తుంది. స్థానిక ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ ప్రాజెక్టును స్వాగతిస్తూ, ఇది స్థానికులకు వినోద, ఆర్థిక అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు.

## 18 ఏండ్ల తర్వాత.. జులై నెలలోనే సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత



**నల్లగొండ :** నాగార్జున సాగర్ నిండు కుండలా మారడంతో.. ఆ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే జులై నెలలోనే 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం 18 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి. ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో.. ఆ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆ దృశ్యాలను పర్యాటకులు తమ కెమెరాల్లో బంధిస్తూ, మరోవైపు ఫొటోలకు ఫోజులిస్తూ ఎంజాయ్ చేశారు. ఇవాళ ఉదయం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మొదట 14 గేట్లను తెరిచారు. సాయంత్రం నాటికి మొత్తం 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. గేట్లను ఎత్తిన నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

### సాగర్ గేట్ల ఎత్తివేత.. మంత్రుల మధ్య గొడబ

షెడ్యూల్ ప్రకారం నల్లగొండ జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా మంగళవారం ఉదయం 10 గంటలకు నాగార్జున సాగర్ గేట్లను తెరువాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉదయం 9 గంటలకు అందరూ బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నాగార్జునసాగర్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కానీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గంట ఆలస్యంగా 10 గంటలకు వచ్చారు. దీంతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తాను నాగార్జునసాగర్‌కు రానని అలిగి బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి వెళ్లిపోయారు. దాంతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ మాత్రమే హెలికాప్టర్‌లో నాగార్జునసాగర్‌కు వెళ్లారు.

## 'రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోంది'

-మొదటిపేజీ తరువాయి

బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. అలాగని మేము ముస్లిలకు వ్యతిరేకం కాదు. ఓబీసీ ద్వారా 10 శాతం రిజర్వేషన్ ముస్లింలకు ఉంది. బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోంది. రాష్ట్రంలో రైతు బంధు అయిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెరమీదకు రైతు బంద్‌ను తీసుకొచ్చారు. ఖమ్మం మున్సిపాలిటీ బీజేపీ పార్టీ కైవసం చేసుకోబోతుంది. మనలో ఏమైనా విభేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి పార్టీ కోసం పని చేయాలి. రాబోయే స్థానిక సంస్థల, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోంది' అని రాంచందర్ రావు జోస్యం చెప్పారు.

## నయా ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్, బీజేపీ నేతల వైఖరిని కేటీఆర్ ప్రశ్నించనున్నారు.

### బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం

కాగా, బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ భవన్‌లో మంగళవారం బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఆగసు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లుపై కాంగ్రెస్, బీజేపీలు కలిసి డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. ఈ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టి కాంగ్రెస్ తప్పుకుంటోందని మండిపడ్డారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు ఆపాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు.

## రేవంత్ చేయి పట్టుకోనున్న రాజాసింగ్ !




**హైదరాబాద్ :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన తరువాత ఆ ఎపిసోడ్ పూర్తయ్యిందని అందరూ భావించారు. కానీ బీజేపీలో ఒక కొత్త డ్రామాకు తెరలేచింది. రాజాసింగ్ రాజీనామా విషయంలో పునరాలోచించాలని ఆ పార్టీకి చెందిన ఒక కార్యకర్త ఆయనతో ఫోన్లో మాట్లాడిన ఆడియో క్లిప్ బీజేపీ లో మరో చర్చకు దారితీసింది. ఆయన పార్టీలో ఉంటేనే బాగుంటుందని కొంతమంది నాయకులు భావిస్తున్నట్లు వారి అంతరంగాన్ని ఆ ఆడియో క్లిప్ ద్వారా బహిరంగపరచినట్లు తెలుస్తోంది. దానికి తోడు ఎంపీ అరవింద్ సైతం ఒక మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజాసింగ్ ఒక మిస్డ్ కాల్ తో పార్టీలో తిరిగి జాయిన్ అవుతారని కామెంట్ చేయడంతో మళ్లీ చర్చ ఊపందుకుంది. అయితే తాను బీజేపీలో తిరిగి చేరే ప్రసక్తే లేదని రాజా సింగ్ ప్రకటించడంతో పాటు అందుకు చేస్తున్న ప్రయత్నాలపై ఆయన ఎదురుదాడికి దిగడంతో దాదాపు ఆయన పార్టీతో తెగతెంపులు చేసుకున్నట్లు తెలుస్తోంది.తాను తిరిగి పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు చేస్తున్న ప్రచారాన్ని ఫేక్ అంటూ తిప్పికొట్టారు. పార్టీలో ప్రస్తుతం పరిస్థితి బాగోలేదని, రాష్ట్రంలో పార్టీ అభివృద్ధిని కొంతమంది అడ్డుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.అలాగే మహిళా శక్తి పేరుతో కొంతమంది తనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం తప్పని, తన నుంచి ఎవరికి హాని జరగదని స్పష్టం చేశారు. అయితే గోషామహల్ నుంచి మాధవీలతకు ప్రాతినిధ్యం కల్పించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోందిబీజేపీలో కరుడుకట్టిన హిందుత్వ వాదిగా పనిచేసిన రాజా సింగ్ అధ్యక్ష స్థానం ఇవ్వలేదని రాజీనామా చేసినట్లు వచ్చిన ఆరోపణలు తిప్పికొడుతూ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ రాజీనామా చేసినట్లు బహిర్గతమయ్యాడు. అయితే కరుడుకట్టిన హిందుత్వ వాది ఆయన ఈ నాయకుడు ఏ పార్టీలో చేరే అవకాశాలున్నాయనే విషయమై చర్చ ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఎక్కువ అవకాశము ఉన్నట్లు గతంలో రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం తో పాటు, ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి పాలనపై ఆయన ప్రశంసల వర్షం కురిపించడం చూస్తుంటే ఎక్కువగా ఆయన ఆ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## మానవతా బంధాలకు నీరాజనాలు

స్నేహం... ఓ చిన్న మాట. కానీ, ఆ మాట వెనుక అంతులేని అనుబంధం, అవ్యాజమైన ప్రేమ, నిస్వార్థపు భావన, ఆప్యాయత, ఆదరణ, ఓటమి సమయంలో అండగా నిలిచే బలం ఉన్నాయి. మనిషి జీవన యాత్రలో కలిసే అనేక సంబంధాల మధ్య, స్నేహబంధం ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంటుంది. ఈ బంధాన్ని గౌరవించేందుకు, అందులోని విలువలను చాటేందుకు, ప్రతి సంవత్సరం జూలై 30న అంతర్జాతీయ స్నేహ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. ఈ దినోత్సవానికి పురాతన చరిత్ర ఉన్నదను కోవలసిన అవసరం లేదు. అయితే, ఈ భావన మాత్రం ఎంతో పాతది. మానవ సమాజం ప్రారంభమైన నాటి నుంచి అనుబంధాలు, మానవ సంబంధాలు, సహజ మిత్రత్వం మానవత్వ నిర్మాణానికి మూలాధారంగా నిలిచాయి. అయితే ఈ భావనకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు రావడంలో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి డాక్టర్ రామోన్ ఆర్టెమియో బ్రాచో. ఆయన 1958లో పారాగ్వే దేశంలో "విశ్వ స్నేహ క్రూసేడ్" ఉద్యమాన్ని ప్రారంభించారు. స్నేహాన్ని ఓ సామాజిక శాంతి సాధనంగా చూడాలన్న ఆయన ఆశయం ప్రపంచ దేశాలకు ప్రభావితం చేసి, చివరకు ఐక్యరాజ్య సమితి 2011లో జూలై 30వ తేదీని "అంతర్జాతీయ స్నేహ దినోత్సవం"గా అధికారికంగా ప్రకటించింది. అంతర్జాతీయ స్నేహ దినోత్సవం యొక్క మూల భావన "స్నేహాన్ని ఓ మానవ సంబంధంగా కాక, మానవతా దృక్పథంగా చూడాలి" అన్నది. ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ తమ తమ సంస్కృతుల ప్రకారం ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నాయి. కొన్ని దేశాల్లో, ముఖ్యంగా భారత దేశంలో, ఆగస్టు నెల మొదటి ఆదివారం ఫ్రెండ్‌షిప్ డేగా నిర్వహించడం విశేషం. విద్యార్థులు, యువత ఈ రోజు స్నేహ బంధాలను పటిష్ఠం చేసుకునే ప్రయత్నం చేస్తారు. ఫ్రెండ్ షిప్ బ్యాండ్లు, గిఫ్ట్‌లు, సందేశాలు, సోషల్ మీడియా పోస్ట్‌లు –ఇవన్నీ ఈ రోజు భాగమైన అంశాలు. అయితే ఈ ఉత్సవానికి ఉన్న లోతైన అర్థం అలాంటి బయటి ఆకర్షణల కన్నా మరింత బలమైనది. మానవ సంబంధాలు – ముఖ్యంగా స్నేహ బంధాలు – మన ఆరోగ్యాన్ని, మన మనోధైర్యాన్ని, మన భావోద్వేగ స్థితిని ప్రభావితం చేస్తాయి. అనేక వైద్య పరిశోధనలు దీన్ని ధృవీకరించాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, నమ్మదగిన స్నేహితుల ఉనికి మనలో ఒత్తిడిని తగ్గించడమే కాక, జీవన నిబద్ధతను పెంచుతుంది. డిప్రెషన్, ఆత్మహత్యల ఊహ వంటి మానసిక సమస్యలను తగ్గించడంలో గాఢమైన మైత్రీ బంధాలు గొప్ప పాత్ర పోషిస్తాయి. స్నేహం యొక్క తాత్వికతను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తే, ఇది మనిషి మానసిక పురోగతికి మార్గం. ఇది ఒక మనిషిని మరొకరిని అర్థం చేసుకునే స్థాయికి చేర్చుతుంది. మన భిన్నతల్ని అంగీకరించేందుకు ప్రేరణ ఇస్తుంది. ఇందులో లాభనష్టాల లెక్కలు ఉండవు. బదులుగా దయ, కనికరం, సహనంతో కూడిన బంధం ఉంటుంది. ఇలాంటి స్నేహ బంధానికి మన భారతీయ సంస్కృతిలో అత్యున్నత స్థానం ఉంది. వేదాలలో "మిత్రస్య చక్షుః" అనే శ్లోకం ద్వారా, సమస్త జీవ జాలాన్ని మిత్రంగా చూడాలన్న తత్వాన్ని ప్రతిపాదించారు. మహా భారతంలో కృష్ణుడు అర్జునుడికి స్నేహితుడిగా మారడమే కాక, గురువుగా, మార్గదర్శిగా, రథ సారథిగా మారాడు. అదే సందర్భంలో కర్ణుడు – దుర్యోధనుడు మధ్య ఉన్న నిబద్ధతా ఆధారంగా, నమ్మకంతో కూడిన స్నేహానికి గుర్తుగా నిలిచింది. రామాయణంలో హనుమంతుడు రాముని పట్ల చూపిన భక్తి, మమకారం – ఇవన్నీ స్నేహానికి ఆదర్శ రూపాలు. ఇక బౌద్ధ ధర్మంలో "మైత్రి" అనే భావన శత్రుత్వ నిర్మూలనకు మార్గంగా చెప్పబడింది. అహింసా, సమభావం, క్షమ అనే దృక్పథాలు మైత్రికి చిత్తశుద్ధిని కలిగిస్తాయి. జైన సిద్ధాంతాల లోనూ, గురునానక్ బోధనల లోనూ మిత్రతకు ఉన్న ప్రాధాన్యత ఎంతో గొప్పది. ఈ ఆధునిక యుగంలో మనకు వందలాది ఫోన్ నెంబర్లు ఉంటాయి. వేలాది సోషల్ మీడియా ఫాలోవర్లు ఉంటారు. కానీ నిజంగా మన హృదయాన్ని అర్థం చేసుకునే వ్యక్తి మాత్రం అరుదైనవారే. సాంకేతికత మన మధ్య భౌతిక దూరాలను తగ్గించినప్పటికీ, మన మధ్య హృదయ దూరాలను పెంచింది. మనం మాట్లాడే మాటలు ఎక్కువైనప్పటికీ, మనం పంచుకునే భావనలు తగ్గి పోయాయి. ఇదే సమయంలో – మనం ఈ అంతర్జాతీయ స్నేహ దినోత్సవాన్ని – మన మధ్య ఉండే అవ్యక్తమైన బంధాలను పునః స్థాపించేందుకు, బలపరిచేందుకు ఉపయోగించు కోవాలి. ప్రపంచంలో ఎన్నో సంఘటనలు, మానవతా విషాదాలు మనకు చెబుతున్న విషయమేమిటంటే – స్నేహం లేని జీవితం రోబో లాంటి జీవితం. అల్లాహాబాద్ రైల్వే స్టేషన్‌లో కుప్పకూలి మృతి చెందిన ఓ వృద్ధుని పక్కన నెలల పాటు కలిసి జీవించిన మిత్రుడు కన్నీటి సందేశమై నిలిచిన ఉదంతం, పదేళ్ల జైలుశిక్ష అనుభవించిన వ్యక్తికి బయటపడి ఎదురైన తొలి పలకరింపు పాత మిత్రుడి నుంచే రావడం –ఇవన్నీ జీవితంలో స్నేహం యొక్క ప్రాధాన్యాన్ని నిలువెత్తు నిరూపించే సంఘటనలే. ఈ దినోత్సవాన్ని సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆత్మ శోధన చేసుకోవాలి – మన స్నేహితులకు చివరిసారి మనం నిజమైన కృతజ్ఞత ఎప్పుడిచ్చాము? వారికి అవసరమై ఉన్నప్పుడు మనం ఎక్కడ ఉన్నాం? మన జీవన ఒత్తిడుల్లో మరిచి పోయిన మిత్ర బంధాలను తిరిగి కనుగొనడానికి ఈ రోజు ఒక ఆవకాశంగా మారాలి. ఒక చిన్న సందేశం, ఒక పాత ఫొటోను షేర్ చేయడం, ఒక హఠాత్ కాల్ – ఇవన్నీ మన బంధాలను తిరిగి వెలిగించ గలదు. మనుషుల మధ్య ద్వేషాన్ని తగ్గించాలంటే, మానవతా విలువలను నిలబెట్టాలంటే – మిత్రతను మన సంస్కృతిలో భాగంగా మార్చాలి. ఒక మంచి స్నేహితుడిని పొందడం అదృష్టం మాత్రమే కాదు, ఆ సంబంధాన్ని నిలబెట్టడం మన బాధ్యత. అట్టడుగు వర్గాల నుంచి, ఉన్నత పదవుల్లో ఉన్నవారిదాకా – ఈ రోజు ప్రతి ఒక్కరిలో ఒక గుర్తింపు కలిగించాలి – స్నేహం ఒక అవసరం మాత్రమే కాదు, మనుషుల మధ్య శాశ్వత శాంతికి నాంది. ఈ రోజు మనందరికీ ఒక పిలుపు. మనం కలుసుకున్న ప్రతి ఒక్కరి జీవితం మన వల్ల ఆనందంగా మారితే, అదే స్నేహానికి నిండు అర్థం. మానవతను నిలబెట్టే మార్గం ఇదే. ప్రేమ, సహనం, అవగాహన – ఇవన్నీ కలిసే రూపమే స్నేహం. ఈ రోజు అందరికీ ఒక మధురమైన గుర్తుగా, ఒక స్ఫూర్తిగా నిలవాలి. స్నేహం ఉన్న చోటే జీవితం ఆశాజనకంగా మారుతుంది. ఆ బంధాన్ని మరువకండి – మానవతా విలువలను ఆప్యాయంగా నిలబెట్టండి.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పులికంటి కృష్ణారెడ్డి



పులికంటి కృష్ణారెడ్డి (జూలై 30, 1931 – నవంబర్ 19, 2007) నటుడిగా, రచయితగా, కథకునిగా, కవిగా, రంగస్థల కళాకారునిగా, బుర్రకథ కళా కారునిగా తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారు. సాహిత్య పత్రికను స్థాపించి, సంపాదకత్వం వహించి, పత్రిక నిర్వహణ కోసం ఒక ముద్రణాలయాన్ని స్థాపించి, పత్రిక ద్వారా ఎందరో కవులకు, రచయితలకు ప్రోత్సాహం అందించిన ఘనత ఆయనది. జానపద వాఙ్మయం మీద, నాటకరంగం మీద ఆయనకు మంచి పట్టు కలిగి ఉండేవారు. 1931, జూలై 30 న చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం జక్కిదోన గ్రామంలో పులికంటి గోవిందరెడ్డి, పాపమ్మ దంపతులకు రైతు కుంటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం జక్కిదోనలోనే సాగింది. ఉన్నత పాఠశాల విద్యకోసం తిరుపతిలోని తిరుపతి దేవస్థానం హిందూ ఉన్నత పాఠశాల (నేటి ఎస్వీ ఉన్నత పాఠశాల) లో చేరారు. ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివేటప్పుడు రైల్వే ఉద్యోగానికి ఎంపికయ్యారు. 13 సంవత్సరాల పాటు భారతీయ రైల్వేలో ఉద్యోగం చేసిన ఆయన నాటకాల మీద మక్కువతో దాన్ని వదులు కున్నారు. నాటకాలు వ్రాయడంలో, వేయడంలో ఆయన గురువు నాగేశం కాగా కవిత్వంలో ఓనమాలు నేర్పింది చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మ. ఆయన దాదాపు 200 కథలు, 60 వచన కవితలు, 5 దృశ్యనాటికలు, 6 శ్రవ్యనాటికలు, పది బుర్రకథలు, 4 సంగీత రూపకాలు, జానపద శైలిలో 43 అమ్మిపదాలు, 60 లలిత గేయాలు రాసారు. రాయలసీమ జీవన వ్యథల్ని దాదాపు 200 కథలుగా వెలువరించిన ఈయన గూడుకోసం గువ్వలు, పులికంటి కథలు, పులికంటి దళిత కథలు, పులికంటి కథావాహిని సంపుటాలను తెచ్చారు. ఇతని కథలు ఇంగ్లీషు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషలలోకి అనువదించ బడ్డాయి. తిరుపతి పరిసర ప్రాంత జనజీవనాన్ని ప్రతిబింబించే నాలుగ్గాళ్ళ మండపం ఈయనకు ఎక్కువ పేరు తెచ్చింది. ఆయన రాసిన అమ్మిపాటలు నండూరి ఎంకిపాటలకు దీటుగా నిలిచాయి. ఆయన ఎన్నో జాతీయ కవిసమ్మేళనాలలో పాల్గొని తన కవితాగానంతో శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేసేవారు. ఆయన మంచి రంగస్థల నటుడిగా పేరు సంపాదించారు. నాటకర చయితగా రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ మెప్పును పొందారు. తిరుపతి లలిత కళా సమితి నాటికల పోటీలలో పలు మార్లు పాల్గొని బహుమతులు పొందారు. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి ఆయన్ను నటనాగ్రేసరుడు అని కొనియాడారు. ఆయన బుర్రకథ గాయకుడు కూడా. కమ్మని గానంతో, చమత్కార వ్యాఖ్యానంతో సాగే ఆయన బుర్రకథలను విని మధురాంతకం రాజారాం వంటి ప్రసిద్ధులు పరవశించి పొగడ్తలతో ముంచెత్తారు. ఆయన మంచి వక్త కూడా. జానపద వాఙ్మయం మీద, నాటకరంగం మీద ఆయనకు మంచి పట్టు ఉండేది. ఆయన తిరుపతి కేంద్రంగా కామధేను అనే సాహిత్య పత్రికను కొన్ని సంవత్సరాలు సంపాదకత్వం వహించి నడిపారు. ఈ పత్రిక నిర్వహణ కోసం ఒక ముద్రణాలయాన్ని స్థాపించారు. ఈ పత్రిక ద్వారా కవులకు, ఇతర రచయితలకు ప్రోత్సాహం కలిగించారు. ఆ పత్రిక ద్వారా ఆయన చేసిన సాహిత్యసేవ గణనీయమైనది. ఆకాశవాణి, దూరదర్శన్ లలో ఆడిషన్ కమిటీ సభ్యుడిగా, సలహాదారునిగా కొంతకాలం వ్యవహరించారు. నటుడిగా, రచయితగా కవిగా పలుబిరుదులు, సన్మానాలు అందుకున్నారు. అగ్గిపుల్ల' నవలకు చక్రపాణి అవార్డు లభించింది. ఆయన రచనలపై పరిశోధనలు చేసి నలుగురు పీహెచ్‌డీ, ముగ్గురు ఎంఫిల్ పట్టాపొందారు. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం 2005లో ఆయనను గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. తన సాహితీ, కళారంగాల కృషికిగాను ఎన్నో ఆవార్డులు, రివార్డులు పొందిన ఆయన పులికంటి సాహితీ సత్కృతి సంస్థను స్థాపించి ఏటా సాహిత్య, కళా రంగాలలో విశేష కృషి చేసిన వారిని సత్కరించారు. ప్రముఖులపై వివిధ సందర్భాలలో పులికంటి రాసిన వ్యాసాలను పులికంటి హృదయ చిత్రాలు పేరుతో పుస్తకంగా తెచ్చారు. చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు ఏ వేదిక ఎక్కినా "రాయలసీమ చిన్నోణ్ణి రాళ్ళమద్దె బతికేవాణ్ణి – రాగాలే ఎరుగక పోయ్‌నా అనురాగానికి అందేవాణ్ణి" అంటూ గొంతెత్తి పాడి అందరి మన్ననలను అందుకున్న ప్రతిభామూర్తి పులికంటి కృష్ణారెడ్డి. తిరుపతిలో 2007 నవంబరులో జరిగిన తెలుగు భాషా బ్రహ్మోత్సవాల సందర్భంగా సన్మాన గ్రహీతల్లో కృష్ణారెడ్డి కూడా ఉన్నారు. అయితే ఆ లోపే, 2007, నవంబర్ 19 న పులికంటి కన్ను మూశారు.

# తెలంగాణ ఏర్పాటు నేపథ్యం..



1956లో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన జరిగిన అనంతరం కొన్నాళ్ళకే మళ్ళీ వేర్పాటు ఉద్యమాలు తలెత్తాయి. 1969లో మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉధృత రూపం దాల్చింది. అప్పుడు ప్రత్యేక తెలంగాణ నేపథ్యంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా సమితి పార్టీ 1971లో 11 లోకసభ స్థానలలో విజయం సాధించింది. ఇందిరా గాంధీ వ్యూహాత్మక చర్యల ఫలితంగా స్వార్థ రాజకీయ ప్రయోజనాల క్రమంలో తెలంగాణ ప్రజా సమితి కాంగ్రెస్ లో విలీనం అయింది. అలా విద్యార్థుల భాగస్వామ్యంతో ఉధృతంగా లేచిన తెలంగాణ ఉద్యమం నీరుగారిపోయింది. తర్వాత 2001, ఏప్రిల్ 27న కె.చంద్రశేఖర్ రావు ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు. 2009 నవంబర్ 29న తాజా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, నివేదిక కూడా ఇచ్చాయి. స్వరాష్ట్రం కోసం 2009 డిసెంబరు 3వ తేదీన ప్రాణ త్యాగం చేసిన తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి. ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ రాజకీయ ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో వివిధ రూపాల ఉద్యమాలను రూపొందించారు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చి వీటిలో చెప్పుకోదగినవి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రారంభమైందని అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంపై సీమాంధ్ర ప్రాంతంలో నిరసనలు మిన్నంటి సమైక్యాంధ్ర ఉద్యమము ఏర్పాటుకు పరిస్థితులు దారితీసాయి. 2011 నుంచి తెలంగాణ ఉద్యమ నాయకత్వం "ఐక్య కార్యాచరణ సమితి" ద్వారా వివిధ రూపాలలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారు. 2010లో తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటిని నియమించగా ఆ కమిటి 6 ప్రతిపాదనలు చేసింది. తెలంగాణ అంతటా ఉద్యోగులు, కార్మికులు 2011లో 42 రోజుల సమ్మె చేశారు. 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణకై కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేసింది. యూపీఏ భేటీలో చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు దిగ్విజయ్‌సింగ్, గులాంనబీ ఆజాద్, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్, ఆర్ఎల్డీ నేత అజిత్‌సింగ్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరుక్ అబ్దుల్లా, ముస్లిం లీగ్ నేత ఇ. అహ్మద్ తదితరులు కాంగ్రెస్ తీర్మానానికి మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన డిమాండ్ సుమారు 60 ఏళ్లుగా కొనసాగుతున్న అంశాన్ని సమావేశంలో ప్రస్తావిస్తూ, హైదరాబాద్ రాజధానిగా పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. సీడబ్ల్యూసీ నిర్ణయాని కనుగుణంగా తెలంగాణ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తెలంగాణను పది జిల్లాలతో హైదరాబాద్‌తో కూడిన రాష్ట్రాన్నే ఏర్పాటు చేస్తామని, పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని, ఈలోగా సీమాంధ్రలో ఎక్కడ అనుకూలంగా ఉంటుందో చూసి అక్కడే నూతన రాజధానిని ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలను కేంద్రం తీసుకుంటుందన్నారు. సమస్యలు పరిష్కరించు కునేందుకు గాను క్యాబినెట్ సబ్ కమిటీ కూలంకషంగా చర్చించి విధి విధానాలు ఏర్పాటు చేస్తుందని తీర్మానించారు. యూపీఏ, సిడబ్ల్యూసిల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ప్రతిని కేంద్రానికి పంపిస్తామని, కేబినెట్ కమిటీ రూపొందించిన అంశాలను న్యాయశాఖకు పంపిస్తారని, ఆ తర్వాత బిల్లు రూపొందు తుందని, ఆ బిల్లును క్యాబినెట్ ఆమోదించి రాష్ట్రపతికి పంపిస్తామని పేర్కొన్నారు. 2013 జూలై 31 న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో, సమైక్యాంధ్ర ఉద్యమం మరల రగిలింది. నాటి కాంగ్రెస్ ఎంపీలు ఎంపీలు గుత్తా సుఖేందరరెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాజయ్య, డాక్టర్ వివేక్ తదితరులు, పార్లమెంటు సమావేశాల్లో సోనియా గాంధీ సమక్షంలోనే తీవ్ర ఆందోళనలు చేశారు. 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభ ఆమోదం లభించింది. ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించింది. 2014 జూన్ 2 న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది. కేసిఆర్ నేతృత్వంలోని తెరాస తొలి మలి ప్రభుత్వాలు ఏర్పాటు చేయగా, ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం హస్తగతం చేసుకుని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో మూడవ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోంది.

## రాజాసింగ్ దారి ఎటు వైపు...

తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపుగా గోషామహల్ నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే తిండోళి రాజాసింగ్ రాజీనామా చేశారు. జూన్ 30, 2025న తన పదవికి, పార్టీకీ రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించిన ఆయన ఈ ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపారు. ఎన్నో దశాబ్దాలుగా హిందుత్వ ఉద్యమానికి గొంతుకగా నిలిచిన ఆయన పార్టీకి గుడ్ బై చెప్పడం పలు రాజకీయ వ్యాఖ్యానాలకు దారి తీసింది. ఈ నిర్ణయానికి కారణాలు, దాని రాజకీయ పరిణామాలు, బీజేపీలో కనిపిస్తున్న అంతర్గత సంక్షోభ లక్షణాలు ఇప్పుడు చర్చనీయాంశ మయ్యాయి. రాజీనామా లేఖలో ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీజేపీ తెలంగాణ శాఖకు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచందర్ రావు నియామకాన్ని ఆయన విమర్శించారు. ఈ నియామక ప్రక్రియలో తనతో సంప్రదించక పోవడమే కాకుండా, పార్టీ అనుసరిస్తున్న మారుతున్న ధోరణులు కార్యకర్తల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "ఇది పార్టీ వ్యతిరేక చర్య కాదు... బలహీనతలను ప్రశ్నించే స్వరూపం" అని లేఖలో స్పష్టంగా రాసారు. తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హిందుత్వ మార్గానికి అనుగుణంగా కొనసాగుతానని ప్రకటించినప్పటికీ, రాష్ట్రంలో పార్టీ నడుస్తున్న మార్గం తన భావజాలానికి విరుద్ధమని వెల్లడించారు. బీజేపీ జాతీయ నాయకత్వం ఈ రాజీనామాను తీవ్రంగా తీసుకుంది. మరుసటి రోజే పార్టీ శాసన శాఖాపరమైన నైతిక నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్టు అభిప్రాయ పడుతూ, రాజాసింగ్‌పై తాత్కాలిక నిషేధం విధించింది. ఇది పార్టీకి పలు మాధ్యమాల్లో దెబ్బతీసిన పరిణామంగా నిలిచింది. కేంద్రానికి అత్యంత సమర్పితంగా ఉండే మిత్ర పక్షాల్లో ఇలాంటి స్వతంత్ర వ్యాఖ్యలు, తిరుగు బాట్లను సహించ బోమని స్పష్టంగా పేర్కొంది. ఈ చర్య బీజేపీలో భిన్న స్వరాలకు స్థానం ఉందా అన్న చర్చకు దారితీసింది. తెలంగాణ బీజేపీలో ఈ పరిణామం పట్ల స్పందనలు మిశ్రమంగా ఉన్నాయి. ఒక వర్గం నేతలు రాజాసింగ్‌ను నైతికంగా సమర్థించగా, మరొక వర్గం మాత్రం ఇది పార్టీకి అవమానకరంగా మిగిలిందని అభిప్రాయ పడింది.

# అందరి మన్ననలు పొందుతున్న రమేష్..

చిన్న వయసులో ప్రజలకు చేరువ..
తెలంగాణ ఉద్యమ సమయం నుండి సమస్యలపై పోరాటం..
యువ ఎమ్మెల్యే రోహిత్ రావు అభిమానంతో కాంగ్రెస్ పార్టీలో చేరిక..
సూర్యరేఖ ప్రత్యేక కథనం..







**రామయంపేట,జూలై29(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన రమేష్ విద్యార్థి దశ నుండి మొదలుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తనదైన శైలిలో పనిచేసిన యువకుడు.అంతేకాకుండా గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఏదైనా సమస్య వస్తే ఆ సమస్య పరిష్కరించడానికి తనవంతు కృషిచేసిన ఘనత అతనిది..దీంతో కాట్రియాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో రమేష్ కు మంచి పేరు ప్రత్యాయతలు లభించాయి.దీంతో రమేష్ ను చాలామంది రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహించడం జరిగింది.రాజకీయంగా ఎదిగితే తమకు మరింత సేవ చేస్తారని నమ్మకం చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజల్లో కలిగింది.అదే సమయంలో మెదక్ ఎమ్మెల్యేగా యువకుడు రోహిత్ రావు పోటీ చేయడం తర్వాత గెలుపొంది ఎమ్మెల్యే కావడం జరిగింది.అంతకుముందు ఎంఎస్ ఓలో పనిచేసిన రమేష్ చారి రోహిత్ రావుతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.చాలామంది యువకులతో పార్టీలో చేరి యూత్ విలేజ్ ప్రెసిడెంట్ నుండి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పనిచేశాడు.గతంలో స్వచ్ఛ కాట్రియాల పేరుతో యువకులలో కలిసి ప్రతి ఆదివారం గుడి,బడి,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది.అలాగే తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర



నాయకుల దిష్టిబొమ్మలు దహనం చేయడం,రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం,రైల్ రోకో వంటి కార్యక్రమాలలో పాల్గొడం జరిగింది.స్కూల్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి నోటు పుస్తకాలు పంపిణీ వంటి కార్యక్రమాలు చేయడం జరిగింది.స్కూల్లో మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో కలిసి భోజనం చేయడం,గ్రామంలో స్కూల్ సమస్యలు పరిష్కరించాలని అప్పటి కలెక్టర్ ధర్మారెడ్డిని పలుమార్లు కలవడం జరిగింది. మైనంపల్లి రోహిత్ రావు చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరిస్తూ ఆయన ఎమ్మెల్యే కావాలని దాదాపు100మంది యువకులతో కలసి 40కిలోమీటర్ల మేర కాట్రియాల గ్రామం నుండి ఏడుపాయల వరకు పాదయాత్ర చేయడం జరిగింది.గత ప్రభుత్వంలో గ్రామంలో బీడీ కార్మికుల కొరకు మీకోసం కార్యక్రమనికి వెళ్ళారు.మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా అనేక రకాల సేవాకార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.పౌల్ట్రీ రైతు సంఘం రామయంపేట మండల అధ్యక్షునిగా కొనసాగడం జరుగుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో ఎల్వోసీలు,సీఎంఆర్ చెక్కులు రోడ్లు డ్రైనేజీలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఎన్నికల తర్వాత మైసిగండి ఆలయంలో మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ లో జిల్లా స్థాయిలో చురుకుగా పాల్గొనడం జరుగుతుంది. రాజకీయంగా ఏ కార్యక్రమం ఉన్న భారీగా యువకులతో బయలుదేరడం జరుగుతుంది. గత వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పూరి గుడిసెలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలోకి వెళ్లి వారిని అప్రమత్తం చేసి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం సమస్య పరిష్కరించడం జరిగింది.గత ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్ రావు గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయడం గెలుపొందిన తర్వాత పార్టీ ఇచ్చే ప్రతి పిలుపు,కార్యక్రమాలకు హాజరు కావడం జరుగుతుంది.చిన్న వయసులో రమేష్ అందరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా మంచి గుర్తింపు లభించింది.భవిష్యత్తులో రమేష్ రాజకీయంగా రాణిస్తారని ప్రజలు భావిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా నాగుల పంచమి వేడుకలు





**నిజాంపేట,జూలై29(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా మంగళవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ ఆలయంలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున తరలి పుట్టలో పాలు పోసి ఎల్లమ్మ తల్లికి దూపదీప నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ లహరి కిష్టారెడ్డి మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం నాగుల పంచమి రోజున మహిళలు ఉదయాన్నే లేచి భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ ఆలయానికి వచ్చి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నిజాంపేట గ్రామ మండల ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి లక్ష్మి ఆంజనేయులు గౌడ్,గ్రామ మహిళలు వెంకటవ్వ,వర్ష,వాణి, కవిత,వర్షిని,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

## నాచారం డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి జోనల్ కమిషనర్ ను
కలిసిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,జూలై29 (సూర్యరేఖ)**నాచారం డివిజన్ లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ వినతి పత్రం అందజేశారు.నాచారం డివిజన్లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు విషయమై చర్చించడం జరిగింది.నూతన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు,హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దుట రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం వి.ఎస్.టి.కాలనీకి మంజూరైన రూ.20 లక్షల సిమెంటు రోడ్డు పనులు తిరిగి రీవాల్యుయేషన్ చేయాలని,బాబానగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనుల విషయమై,పటేల్ కుంట చెరువు సుందరీ కరణ మరియు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది.అభివృద్ధి పనులకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## నాగుల పంచమి పర్వదినం..ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్,జూలై 29 (సూర్యరేఖ)** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించు కొని మంగళవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరసిద్ధి వినాయకుడు, శివలింగం,సుబ్రమణ్యస్వామి జంట నాగులకు పురోహితుడు నవీన్ ఆచార్య ఆధ్వర్యంలో అభిషేకం,అర్చనలు నిర్వహించ బడ్డాయి.ఈ పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని నాగ దేవతల ఆశీస్సులు పొందారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,జూలై27(సూర్యరేఖ)**మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన కంపె రాజు (35)గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీలం కనకరాజు మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో బి.కనకరాజు స్వామి శ్రీకాంత్, పర్షరాములు మల్లయ్య యాదగిరి పర్షయ్య కనక రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చురాజుపల్లిలో దాతల సహకారంతో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు...



**నిజాంపేట,జూలై29(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో మంగళవారం చిమ్మనమైన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చందిరి సుధాకర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,ల సహకారంతో గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద 100 వాట్స్ 8 ఫ్లడ్ లైట్స్ ను గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుదం మల్లేశం పోచయ్య పనసరెడ్డి ముత్యాలు దుర్గొళ్ళ రాజు,నక్క రవీందర్ మహంకాళి నరేష్ ప్రశాంత్ గౌడ్, రామచంద్రం,కందూరి ప్రవీణ్ మహేష్ కిస్తోళ్ల శ్రీనివాస్ గంగమ్మ యాదగిరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సేన నూతన కమిటీ ఏర్పాటు.

**విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు కొత్మీర్కర్ వినయ్ కుమార్**



**కామారెడ్డి,జూలై 29(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థి సేన కళాశాల కమిటీని నియమించారు.ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, విద్యార్థి సేన ఎల్లప్పుడూ సమాజ సేవలో ముందుంటుందని పేర్కొన్నారు.

**నూతనంగా నియమితులైన విద్యార్థి నాయకులు:**
విద్యార్థి సేన నూతన కమిటీ అధ్యక్షుడుగా ప్రణీత్ కుమార్,ఉపాధ్యక్షుడుగా పవన్ తేజ,ప్రధాన కార్యదర్శిగా ఆత్మరత్, కార్యదర్శిగా కూతుబ్ ఉద్దిన్, లు నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు ప్రసాద్,ప్రదేశ్ రాజు,రోహిత్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

**కొత్త రేషన్ కార్డుదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు..**
**రేషన్ కార్డుల జారీ..నిరంతర ప్రక్రియ**
**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**



**కామారెడ్డి,జూలై 29(సూర్యరేఖ)** పదేళ్లు బీఆర్ఎస్ పరిపాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు.ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికారం కోల్పోయాక,మహిళలు,పేదలపై మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని మంత్రి సీతక్క తీవ్ర స్థాయిలో పరోక్షంగా కేటీఆర్ పై ఫైరయ్యారు. మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని వనదుర్గ పెద్దమ్మ కళ్యాణ మండపంలో జరిగిన డ్వాక్రా రుణాలు,నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.పదేళ్లపాటు కొత్త రేషన్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలను చెప్పులరిగేలా తిప్పించుకొని ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని మండిపడ్డారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులు ఇస్తుంటే,అది చూసి ఓర్చుకోలేక ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళల పేదల సంక్షేమం గుర్తుకు రానివారు అధికారం కోల్పోయాక మహిళలు పేదల సంక్షేమం గురించి సన్నాయి నొక్కులు నొక్కుతుండడం విడ్డూరంగా ఉందన్నారు.చేతిలో చిల్లిగవ్వ లేకుండా గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు తిరిగే పరిస్థితి లేకుండేదని కానీ అత్యవసర పరిస్థితుల్లో ఫ్రీగా బస్సు ఎక్కి తిరిగే పరిస్థితి ప్రస్తుతం మహిళలకు తమ ప్రభుత్వం కల్పించిందన్నారు.ఫ్రీ జర్నీ పథకమే కాకుండా, మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లీకేజీ రుణాలు అందజేస్తూ,ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేయడమే కాకుండా,పెట్రోల్ బంకులకు ఓనర్లను కూడా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రుణాలను వృధా చేయకుండా,మంచిగా సద్వినియోగం చేసుకొని,అభివృద్ధి పథంలో స్వయం సహాయక సంఘాల నడుపు కోవాలని వివరించారు.మహిళా సంఘంలో ఎవరైన ఆపదలో ఉంటే వారికి వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు,ప్రమాదవశాత్తు మహిళ చనిపోయే 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరుగుతుందని,ఇప్పటి వరకూ చనిపోయిన వారికి రూ.40 కోట్లు ప్రతిఒక్కరికి 10 లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. మహిళా సంఘంలో రుణం తీసుకున్న తర్వాత అనుకొని కారణాలతో మహిళా చనిపోతే ఆ రుణభారం వారి కుటుంబాలపై పడకుండా రూ.2 లక్షల ప్రభుత్వం మాఫీ చేస్తుందని అదేవిధంగా 60 ఏండ్లు దాటిన మహిళకు,15 సంవత్సరాలు దాటిని బాలికలకు మహిళా సంఘంలో సభ్యులుగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు.ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని,ఇళ్లు కట్టుకునే ఆర్థిక స్థోమత లేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం కూడా ఇప్పిస్తామని,రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల మహిళలకు ప్రతి నెల అద్దె బస్సుల రాబడిని అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,అడిషనల్ కలెక్టర్ విక్టర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో వీణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్,దోమకొండ, భిక్కనూరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనంతరెడ్డి,తిరుపరి భీమ్ రెడ్డి వివిధ శాఖల అధికారులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాశీ బుగ్గ ఆలయంలో శివుణ్ణి పూజిస్తే కోరికలు నెరవేరుతాయి





**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 29(సూర్యరేఖ)** బహదూర్ పూర్ లోని కిషన్ బాగ్ ప్రాంతంలోని చారిత్రాత్మక పురాతన కాశీ బుగ్గ శివాలయంలో ఆలయ ప్రధాన సేవకుడు విజయ్ మహారాజ్ నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో శ్రీ పరశురామ్ సేవా మండల వ్యవస్థాపక అధ్యక్షుడు నవరత్న ఇండోరియా పాల్గొని రుద్రాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించి,ప్రసాద వితరణ గావించారు.ఈ సందర్భంగా నవరత్న ఇండోరియా మాట్లాడుతూ...ప్రదోషం అంటేనే పాపాలను తొలగించేది యని,ఈ కాలంలో శివపూజ చేయడం వల్ల గత జన్మల పాపాలు ప్రస్తుత జన్మలో తెలియకుండా చేసిన పాపాలు కూడా నశిస్తాయని ప్రగాఢ నమ్మకం అన్నారు.ఈ ప్రదోష వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించిన వారికి కోరిన కోరికలు నెరవేరుతాయని ఆరోగ్యం ఐశ్వర్యం సంతోషకరమైన జీవితం లభిస్తుందని ప్రశస్తి భక్తుల నమ్మకం అన్నారు.ఈ కార్యక్రమంలో నవీన్ అగర్వాల్,శివ యాదవ్,ప్రవీణ్ యాదవ్,విశాల్ అగర్వాల్ తదితర భక్తులు హాజరయ్యారు.

## ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యం...

**మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి..**

**నిజాంపేట,జూలై29(సూర్యరేఖ)**ఈ వర్షాకాలం గ్రామాలలోని ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండలం వెంకటాపూర్ (కె) తాండ గ్రామంలో మంగళవారం మిషన్ భగీరథ నీటిపై తాండ ప్రజలకు అవగాహన కల్పించి నీటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని ప్రజలు మిషన్ భగీరథ నీరును సద్వినియం చేసుకోవాలని. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లను ల్యాబ్ అధికారుల సమక్షంలో పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించామన్నారు. మిషన్ భగీరథ నీళ్లపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని తాండ వాసులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రేమ,మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ మణికంఠ గౌడ్,జిల్లా ల్యాబ్ అసిస్టెంట్ సామయ్య,హెల్పర్ రామస్వామి ఫీల్డ్ అసిస్టెంట్ కైలాష్,సుధాకర్ రెడ్డి,వాటర్ మెన్ నరేందర్ రవీందర్, అశోక్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.



## నూతన హంగులతో ప్రారంభం కానున్న సెంట్రల్ బ్యాంక్



**నిజాంపేట,జూలై29(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాత బ్రాంచ్ ను గ్రామంలోని మెయిన్ రోడ్డుకు తరలించడం జరుగుతుందని బ్యాంక్ మేనేజర్ కృష్ణ చైతన్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గతంలో గత కొద్దిరోజులుగా పాత భవనంలో కొనసాగిన బ్యాంకును నూతన హంగులతో కొత్త భవనంలోకి తరలించడం జరుగుతుందని బ్యాంకు ఖాతా వినియోగదారులు గమనించాలన్నారు. రానున్న రోజుల్లో బ్యాంకు వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మసూద్ అలీ,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగ దేవతకు పూజలు..



**మందమర్రి,జులై 29(సూర్యరేఖ)** శ్రావణ మాసంలో వచ్చిన తొలి పండగ కావడంతో ప్రకృతిలో భాగమైన పాములను సైతం గౌరవించాలనే ఉద్దేశ్యంతో భక్తులు నాగ దేవతకు అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నాగ పంచమి పండుగను ఘనంగా నిర్వహించారు.మార్కెట్ ఏరియాలోని వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణ పరిధిలోని పలు ఆలయాల్లో నాగ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం వేకువ జామునుండే మహిళలు దేవాలయాల్లో బారులు తీరి పరమ శివుని ఆశీస్సులతో సకల శుభాలు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లోని పాము పుట్టలో నాగేంద్ర స్వామికి,నాగ దేవతకు అభిషేకాలు,పండ్లు,గుడ్లు, పసుపు, కుంకుమ,పూలు సమర్పించి మొక్కులు సమర్పించారు.కాలసర్ప దోషం ఉన్నవాళ్లు విశేష ఫల ప్రదమైన ఈ రోజు శ్రీసర్ప సూక్తం పరాయణం, నాగదేవతలకు పూజ చేస్తే సకల దోషాలు తొలగిపోయి,అదృష్టం కలిసి వస్తుందని భక్తుల నమ్మకం.

## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో భారాస ఖాళీ



**కామారెడ్డి,జూలై29(సూర్య రేఖ) :** ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ వీడీసీ చైర్మన్ ముదాం సత్యం,శ్రీనివాస్ రెడ్డిలు ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ మహేందర్ రెడ్డి,ముదాం సత్యం,శ్రీనివాస్ రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వ పాలకుల అసమర్ధ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని,ప్రజలకు న్యాయం జరగకపోవడం వల్ల విసుగొచ్చిందన్నారు.కానీ గత 18 నెలల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో ఎల్లారెడ్డిలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. అది చూసి ఆకర్షితులమైనట్లు చెప్పారు.సీసీ రోడ్లు నిర్మాణం,బోర్ల తవ్వకం,ఇందిరమ్మ ఇళ్ల మంజూర్లు,కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు,సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇంటికి చేరవేసే సదుపాయం,ఎల్ఓసీ ద్వారా ఆర్థికసాయం వంటి అనేక పథకాలు ప్రజలకు అందుతున్నాయని ఆయన వివరించారు.

# పెంచిన సర్వీస్ చార్జీలను తగ్గించాలి





**ఏపీ,తమిళనాడు,కేరళ రాష్ట్రాల మధ్య పరస్పర ఒప్పందం కుదుర్చుకోవాలని కమిషనర్ కు విజ్ఞప్తి..**

**ట్రాన్స్ పోర్టు కమిషనర్ ను కలిసిన తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు..**

**హైదరాబాద్,జూలై29 (సూర్యరేఖ)** తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్రమోహన్ ను మంగళవారం కలిసి పెంచిన సర్వీస్ చార్జీలపైన స్పందించాలని కోరడం జరిగింది.ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కేరళ తదితర రాష్ట్రాల మధ్య పరస్పర ఒప్పందం చేసుకోవాలని కమిషనర్ ను కోరారు. స్పందించిన కమిషనర్ సురేంద్రమోహన్ ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఇల్లిటం నరసింహారెడ్డి ఉపాధ్యక్షులు పి.మల్లేశం,సంయుక్త కార్యదర్శి కే. సోమయ్య ఎస్.వెంకటేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఏ.బాల్ రెడ్డి జి.అనిల్ కుమార్ వి.శోభన్ ఎండి. షరీఫ్ హెచ్.రమణారెడ్డి,ఎం. సంతోష్ రెడ్డి,కోశాధికారి ఎం.కొండల్ రెడ్డి కే.హరీష్ గౌరవ అధ్యక్షులు ఏ.ఆనంద్,జి భీష్మాచారి బి. యాదయ్య,లతోపాటు అన్ని శాఖలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదు





### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూలై 29(సూర్యరేఖ)** రామంతపూర్ భగయత్ వెంకట సాయినగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో మంజూరైన బాక్స్ కల్వర్ట్ ను అధికారులను తప్పుదోవ పట్టించి మంజూరైన బాక్స్ కల్వర్టు ను వెయ్యకుండా అడ్డుకుంటున్నారని మంగళవారం వెంకటసాయి నగర్ కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటే వారిపైనా న్యాయ పరమైన చర్యలు చేపడతామని అన్నారు.ఇప్పటికే రామంతపూర్ భగయత్ కాలనీలకు కోటి రూపాయలు మంజూరు చేయించి డ్రైనేజీ లైన్లు పూర్తి చేయించామని మంజూరైన బాక్స్ కల్వర్టు పనులకు త్వరలో శంకుస్థాపన చేసి పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు,సర్వ సత్తయ్య యాదవ్ గోపాల్ ఆర్. గోవింద్,ఏ.విజయేందర్ రెడ్డి శంకర్ శ్రీనివాస్ గౌడ్, అశోక్ నవీన్ కీర్తి చారి సయ్యద్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు






**కొల్చారం,జూలై 29(సూర్యరేఖ)** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చౌరిగారి నాగభూషణం జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఏడుపాయల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏడుపాయల టీజంక్షన్ ఆవరణలో కొల్చారం మండలానికి చెందిన వివిధ దినపత్రికల రిపోర్టర్లతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ చౌరిగారి నాగభూషణం మాట్లాడుతూ. నాకు పుట్టినరోజు తెలిపిన ప్రతి ఒక్కరికి,కొల్చారం మండలానికి చెందిన నాతోటి పత్రిక విలేకరుల బృందానికి కొల్చారం మండలం వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులకు, శ్రేయోభిలాషులకు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలుస్తున్నానని సీనియర్ జర్నలిస్ట్ నాగభూషణం అన్నారు.

### ఆగస్టు 3,4 తేదీలలో ఇంటింటికి బిజెపి జయప్రదం చేదాం..

**నితీష్ రెడ్డి**

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై29 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు మహా సంపర్ కు అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 3,4 తేదీలలో జరుగనున్న ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని భారతీయ జనతా పార్టీ అనుబంధ బీజేవైఎం లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు జొన్నాడ నితీష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా లంగర్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నితీష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్లోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పలకరిస్తూ భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ విజయాలు,అయన పాలనలో దేశం సాధించిన ప్రగతిపై ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ వైఫల్యాలు మోసాలను ప్రజలకు వివరిస్తూ,అవగాహన కల్పిస్తూ చైతన్య పరచడం జరుగుతోందని అన్నారు.ప్రతి బీజేపీ నాయకుడు,కార్యకర్త కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని జొన్నాడ నితీష్ రెడ్డి పిలుపునిచ్చారు.



### నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ..



**మందమర్రి,జులై29(సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మంత్రి వివేక్ వెంకట స్వామి,ఎంపీ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం చిర్రకుంట గ్రామంలో ఎంపీడీవో ఎన్. రాజేశ్వర్ తో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రాంచందర్ 60 ఆహార భద్రత కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం కొరకు పాటుపడుతుందన్నారు.గతంలో పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలనలో,రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దాల రాజయ్య,కాంగ్రెస్ నాయకులు సంపత్ రావు, కొప్పుల రాములు,అత్తి పోశయ్య,దుర్గం సుధాకర్, కామెర బాలయ్య మెండే మహేందర్,పంచాయతి కార్యదర్శి రమేష్,ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ శెట్టి సత్యనారాయణ,రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

**కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్**



**కామారెడ్డి,జిల్లా29(సూర్యరేఖ)**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి,మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ అన్నారు. మంగళవారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్ హిమాయత్ నగర్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి అజ్మతుల్లా హుస్సేన్,జహీరాబాద్ పార్లమెంటరీ ఇంచార్జి బండి రమేష్,ఉప్పల శ్రీనివాస్,యాదయ్య తోపాటు కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు పార్టీ నాయకులు మానాల మోహన్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బుజ్జితోపాటు నరేష్ నాయక్,లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇన్చార్జి మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి లబ్ధిదారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి గత 18 నెలల్లో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని కార్యకర్తలకు ఆమె సూచించారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలు,మండలాలలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా కృషి చేయాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపునకు కృషి చేయాలని వీరికి దిశా నిర్దేశం చేశారు.

### వైభవంగా నాగదేవతకు పాలు పోసి పూజలు చేసిన మహిళలు..



**కొల్చారం,జులై29(సూర్యరేఖ)** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల వ్యాప్తంగా ఆలయాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి.మహిళలు,చిన్నారులు నూతన సంప్రదాయ వస్త్రాలు ధరించి పెద్ద ఎత్తున రేణుక ఎల్లమ్మ,పోచమ్మ ఆలయాల వద్ద అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతకు పసుపు కుంకుమలతో అలంకరించి కొబ్బరి కాయలు కొట్టి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేసి నాగదేవతను దర్శించుకున్నారు. అమ్మవార్లను దర్శించు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ వేడుకలలో మాజీ మహిళా సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు,మహిళలు చిన్నారులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "సూర్యరేఖ" కథనానికి స్పందన



మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సమస్యల పరిష్కారానికి చొరవ..
క్షేత్ర స్థాయి పర్యటన చేసిన జలమండలి సర్కిల్ ఫోర్ సిజిఎం నారాయణ





**రాజేంద్రనగర్,జులై29(సూర్యరేఖ)** అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నారు..సూర్యరేఖ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. వివరాల ప్రకారం..ఇటీవల సూర్యరేఖ దినపత్రికలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనే ప్రజలకు ఇబ్బందులు అనే శీర్షికకు అధికారులు స్పందించారు.ఈ మేరకు మంగళవారం జలమండలి సర్కిల్ ఫోర్ సిజిఎం నారాయణ,సీజీఎం సాయిలక్ష్మి జిఎం. రేణుక డీజీఎం అబ్దుల్ ఖదీర్, మేనేజర్ లోక్నాథ్,ల బృందంతో కలిసి మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మోహన్ రెడ్డి నగర్ బస్తీలో క్షేత్ర స్థాయి పర్యటన చేశారు.ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు వ్యవస్థను పరిశీలించారు.సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు.

**..మంచినీటి,డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం..**
**..జలమండలి సర్కిల్ 4 సిజిఎం నారాయణ**

రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ పరిధిలో మంచినీటి సరఫరా,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జలమండలి సర్కిల్ 4 సిజిఎం నారాయణ తెలిపారు.క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి అంచనాలు రూపొందించి పరిశీలించేందుకు స్థానిక అధికారులు పనిచేస్తారన్నారు.ఈ మేరకు సూర్యరేఖ ప్రతినిధికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# కొల్చారం మండలంలో విస్తృత తనిఖీలు









ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ బాధ్యత వైద్య సిబ్బందిదే..
కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం,జూలై29(సూర్యరేఖ)**పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ ద్వారా నిరంత రాయ విద్యుత్ కొల్చారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోతంశెట్టి పల్లి సబ్ స్టేషన్,లను కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. మంగళవా రం కొల్చారం మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.జిల్లా పాలనాధికారి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది దేనని పోతంశెట్టిపల్లి సబ్‌స్టేషన్ ద్వారా నిరంతరాయ విద్యుత్ అందుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోతం శెట్టిపల్లి సబ్ స్టేషన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా కొల్చారం పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్,ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్‌తో పాటు,విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీబీపీ, షుగర్,రక్తపోటు తదితర వ్యాధుల నిర్ధారణ కోసం సగటున ప్రతిరోజు ఎన్ని రక్తపరీకలు జరుపుతున్నారు. వాటి ఫలితాలను ఎలా తెలియజేస్తున్నారని ప్రశ్నించారు.రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి,పలుసూచనలు చేశారు.ప్రభుత్వ బడులు,వసతి గృహాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో పిల్లల రక్త నమూనాలను సైతం సేకరించాలని పీ.హెచ్.సీలలో పరీక్షలు జరిపి వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పాముకాటు మందు ఇతర అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు సిబ్బంది అం దుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ పోతం శెట్టిపల్లి సబ్ స్టేషన్ ను పరిశీలించి సబ్‌స్టే షన్ ద్వారా విద్యుత్ సరఫరా విధానాన్ని సంబంధిత అధికారుల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరాయ విద్యుత్ అందించడానికి పలుసూచన చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# గుంతలమయంతో అస్తవ్యస్తంగా మారిన బెల్లంపల్లిలోని ప్రధాన రహదారులు







పట్టించుకోని అధికారులు
సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంసిపిఐయు
జిల్లా సహాయ కార్యదర్శి పసిలేటి వెంకటేష్ డిమాండ్

**బెల్లంపల్లి,జూలై29(సూర్య రేఖ)** బెల్లంపల్లిలోని ప్రధాన రహదారులు గుంతలమయంతో అస్తవ్యస్తంగా మారాయని ఎంసీపీఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బెల్లంపల్లిలో ఏరియా హాస్పిటల్ నుండి మొదలు కుంటే కొత్త బస్టాండ్ వరకు రోడ్డు గుంతలతో బెల్లంపల్లిలోని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని,ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే ఇదే తంతు కొనసాగుతుందని సంవత్సరకాలంలో మూడు నెలలు మాత్రమే రోడ్డు సక్రమంగా ఉంటుందని తాత్కాలికంగా మట్టి పోసి నింపడమే తప్ప రోడ్డుకు శాశ్వత పరిష్కారం మాత్రం చేయడం లేదని,రోడ్డు ఇలా గుంతలు పడడం వల్ల ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు కింద పడిపోయి కాళ్లు చేతులు విరగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతున్నాయని,దీనివల్ల ఎంతో మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని,ఒకసారి బెల్లంపల్లిలో ఉన్న అధికారులు అందరూ కూడా వారి వారి గవర్నమెంట్ వాహనాలలో తిరగ కుండా ఒకసారి మంచి మనసు చేసుకొని ద్విచక్ర వాహనాల మీద వెళ్తే ప్రజల బాధ వారికి అర్థమవుతుందని ఇప్పటికైనా సంబంధిత ఎమ్మెల్యే స్పందించి ఏరియా హాస్పిటల్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొత్త రోడ్డును వేయించి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల ప్రాణాలను కాపాడాలని అదేవిధంగా రోడ్లు ఊడువక దుమ్ము దూలి కండ్లలో పడి ప్రజలు ఇబ్బందులు ఎదురకొంటున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లకు ఇరువైపులా వుడి పించి ప్రజలకు ఇబ్బంది కలగకుండ చూడాలని ఎంసిపిఐయూ పార్టీ తరపున డిమాండ్ చేశారు. లేనియెడల ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్,తొగరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి రూ.7.39 కోట్లు మంజూరు..



త్వరలో పనులు ప్రారంభిస్తాం:
కార్పొరేటర్ రజితా రెడ్డి

**ఉప్పల్,జూలై 29(సూర్య రేఖ)** ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులను మంజూరు చేస్తున్నారు.నాడు మల్కా జిగిఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తిగా నేడు ముఖ్యమంత్రిగా రేవంత్రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి రూ.7.39 కోట్ల నిధులను మరోసారి కేటాయించినట్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజితరెడ్డి వెల్లడించారు. మంగళవారం కార్పొరేటర్ మాట్లాడుతూ...ఉప్పల్ డివిజన్లోని న్యూవిజయపురికాలనీ సరస్వతికాలనీ సెవెన్హెల్స్కాలనీ గణేష్నగర్ శాంతినగర్, పద్మావతికాలనీల లో సీసీ రోడ్ల పనులకు రూ.1.82 కోట్లు ఉప్పల్‌లో ఆర్సీసీ పైపులైను నిర్మాణానికి రూ.65 లక్షలు శ్రీరమణపురంలో ఆర్సీసీ పైపులైను నిర్మాణా నికి రూ.98లక్షలు సౌత్ స్వరూప్నగర్ ఆర్సీసీ పైపులైను నిర్మాణానికి రూ.96లక్షలు మాల బస్తీలో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.32లక్ష లు, సత్యనగర్ లో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.20లక్షలు విజ యపురికాలనీలో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ. 20లక్షలు శాంతినగర్ లో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.15 లక్షలు, గణేష్ నగర్‌లోని ఎస్సీ,ఎస్టీ శ్మశాన వాటికలో వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ.90 లక్షలు, హనుమాన్నగర్ లోని హిందూ శ్మశాన వాటికలో వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ.90 లక్షలు, వెంకటేశ్వరకాలనీలోని ముదిరాజ్ శ్మశాన వాటికలో వివిధ రకాల పనులకు రూ.31లక్షలు కేటాయించి నట్లు కార్పొరేటర్ రజిత రెడ్డిలు తెలిపారు.పనులను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు.

## కూల్చిన పెద్దమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలి..దేవర వంశీ.



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై29(సూర్యరేఖ)**బంజారాహిల్స్ రోడ్ నెం12 లోని పెద్దమ్మ ఆలయ కూల్చివేతపై హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ బృందంతో కలిసి నిరసన తెలిపారు.ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతూ హైదరాబాద్ కలెక్టరేట్ లో భాజపా సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజక వర్గం గుడిమల్కపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ మెమోరాండం అందచేశారు.ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క వర్గానికి కొమ్ముకాస్తూ హిందువులను అణచివేయాలని ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.కూల్చిన పెద్దమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలని దేవర వంశీ డిమాండ్ చేసారు.

## బీఆర్ఎస్ దుష్ప్రచారాలు మానుకోవాలి..

అభివృద్ధిని చూసి ఓర్వడం లేదు..
బిజెపిలో బీఆర్ఎస్ విలీనానికి ప్రయత్నాలు..
ఎంపీ సీఎం రమేష్ ఆరోపణలో వాస్తవం ఉంది.
మంత్రి సీతక్క



**రామాయంపేట,జూలై29(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం మానుకోవాలని మంత్రి సీతక్క ఇతవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓరువలేక అర్థంపర్థం లేని ఆరోపణలు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపిలో బీఆర్ఎస్ విలీనానికి అన్ని ప్రయత్నాలు చేశారని అన్నారు.ఇందుకు బిజెపి ఎంపీ సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలే ఆధారం అన్నారు. ఎలాంటి చర్చలు జరపకుంటే బీఆర్ఎస్ నాయకులు కేసిఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని ఆమె ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు మంచి రోజులు వచ్చాయని అన్నారు.కెసిఆర్,కేటీఆర్ ను యావత్ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించి మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం కుటుంబ సభ్యుల కోసం యావత్ తెలంగాణను బిజెపికి తాకట్టుపెట్టే నిచమైన సంస్కృతి బీఆర్ఎస్ ది అన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రతిపక్ష హోదాలో రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే ఎమ్మెల్యే ధ్యేయం





అభివృద్ధి పనుల పరిశీలనలో కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్

**రాజేంద్రనగర్,జులై29(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,ధనుంజయ్,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మారెడ్డి,అనిల్,ఖలీల్,లు అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం సమీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇటీవల మైలార్ దేవ్‌పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్‌లో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మంచినీరు,రోడ్లు,వీధిదీపాలు,డ్రైనేజీ,పారిశుద్ధ్యం ఇలా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నారన్నారు.ఎప్పటికప్పుడు స్థానికంగా పర్యటనలు చేస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నార న్నారు.స్థానికంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా తమ దృష్టికి తేవాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే స్థానికంగా కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చూస్తామన్నారు. దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడ్తున్నామని. అభివృద్ధితో పాటు సంక్షేమం కోసం పాటుపడ్తున్నామని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయల కల్పన కోసం అధిక ప్రాధాన్యతనిచ్చి పనులను చేపట్టి పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.డివిజన్ పరిధిలో పర్యటించి అన్ని సమస్యలను గుర్తిస్తున్నా మన్నారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం అవసరమైన పనులను గుర్తించేందుకు ప్రతిపాదనలు రూపొంది స్తున్నామన్నారు.ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



**ముస్తాబాద్,జూలై30(సూర్యరేఖ)** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో మునర కంపెనీ కరీంనగర్ జిల్లా డెవలప్ మెంట్ ఆఫీసర్ అఖిల్ ఆధ్వర్యములో గూడెం రైతులకు నాటు వేసిన మొదటి నుండి క్రాప్ వచ్చే వరకు పిలకలు,మోగి పురుగు,యూరియా,దుక్కి మందుల వాడకంపై అవగాహన కల్పిస్తూ,పొటాష్,బ్లాక్ పొటాష్,నత్రజని, భాస్వరం,ఫార్ములా, 3,4 ఇవన్నీ ఎంటెక్ కంపెనీలో ఉంటాయని రైతులకు తెలియజేశారు.ఈ ఎంటెక్ వాడితే మొక్కకు కావలసిన పోషకాలు అన్ని ఎంటెక్ లో ఉంటాయని,45 రోజుల వరకు ఏ మందు వాడాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమములో సిరిసిల్ల మార్కెటింగ్ ఆఫీసర్,బిక్షపతి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి గాని మైనింగ్ సందర్శించిన డిఎంఎస్ ఎన్ నాగేశ్వరరావు



**బెల్లంపల్లి,జులై29(సూర్య రేఖ)** బెల్లంపల్లి శాంతిఖని మైన్ సందర్శించిన ఎన్ నాగేశ్వర్ రావు,డిఎంఎస్,మైనింగ్ శాంతిఖని మైన్ అండర్గ్రౌండ్ కు సందర్శించారు.ఈ కార్యక్రమంలో జి.దేవేందర్,జిఎం మందమరి అబ్దుల్ ఖదీర్,ఏజెంట్,ఎస్ కే గ్రూప్ బాలాజీ భగవంత్ ఝా,సంజయ్ కుమార్ సిన్హా,ఎస్ ఓ ఎం శాంతిఖని మైన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రమాదరహిత సింగరేణి మన అందరి లక్ష్యం అని అన్నారు.గనిలో పని ప్రదేశాలను పరిశీలించి అధికారులు తీసుకుంటున్న రక్షణ చర్యలను అడిగి తెలు సుకున్నారు.

## భగత్ సింగ్ నగర్ లో రోడ్డు వేసి బస్తీవాసుల కష్టాలు తొలగించండి



**మందమర్రి,జులై29(సూర్యరేఖ)**మందమర్రి పట్టణంలోని మార్కెట్ ఏరియాలోని భగత్ సింగ్ నగర్ లో అడుగడుగున గుంతలతో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటి కీ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పం దించి నూతనంగా రోడ్ వేసి కాలనీవాసుల ఇబ్బందులు తొలగించాలని లేని పక్షంలో జిఎం కార్యాలయం ఎదుట నిరహార దీక్ష చేపడతామని 14వ వార్డుకు చెందిన భగత్ సింగ్ నగర్ బస్తీవాసులు స్పష్టం చేశారు. మంగళవారం విలేకరులతో కాలని వాసులు మాట్లాడుతూ..మార్కెట్ ప్రాంతంలోని భగత్ సింగ్ నగర్ రోడ్డు,దీపక్ నగర్,శ్రీపతి నగర్ లకు ముఖ్య కూడలిలాంటిదని అలాంటి భగత్ సింగ్ నగర్ లో అడుగడుగున గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇదివరకు వేసిన రోడ్డు పూర్తిగా పాడైపోయిందని,ఇరుకుగా ఉన్న రోడ్డును వెడల్పు చేసి నూతనంగా రోడ్డు వేయాలని గతంలో సింగరేణి జిఎం కు ఆరు సార్లు వినతులు సమర్పించామని తెలిపారు.ఈ సమస్యను తీర్చాలని ఎమ్మెల్యేకు కూడా తమ బాధను తెలిపామని,ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించని పక్షంలో సింగరేణి జిఎం కార్యాల యం ఎదుట నిరాహార దీక్ష చేపడతామని కాలనీవాసులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భగత్ సింగ్ కాలనీవాసులు రాయబారపు కిరణ్ వెంకన్న రసూల్,సోమయ్య,శేఖర్,పోలు శ్రీనివాస్ జమాల్ కిష్టయ్య సురేందర్,రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న మైనారిటీ నాయకుడు



**బెల్లంపల్లి,జులై29(సూర్య రేఖ)** వర్షంలో తడుస్తూ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది ఇబ్బందులను గుర్తించి మైనారిటీ నాయకుడు ఆలీ వారికి రెయిన్ కోట్లు అందించి తనగొప్ప మనసును చాటుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బెల్లంపల్లి మున్సిపాలిటీకి సంబంధిం చిన పారిశుద్ధ్య సిబ్బంది వార్డులలో తిరుగుతూ వర్షానికి తడుస్తూ ఇబ్బందులు పడుతున్నార న్నారు.వర్షంలోనే విధులు నిర్వహిస్తూ ఇబ్బంది పడుతున్నారని తెలిసి రెయిన్ కోట్లు అందించానని పేర్కొన్నారు.

### అత్తాపూర్ మూసీ కాలువలో మొసలి కలకలం..



రాజేంద్రనగర్,జులై29(సూర్యరేఖ) రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్‌లో మొసలి కలకలం సృష్టించింది.అత్తాపూర్ మూసీ కాలువ,హసన్ నగర్ మీరాలం చెరువులో మొసళ్లు స్వైర విహారం చేస్తున్నాయి.కొన్నిసార్లు అవి ఒడ్డుకు వస్తుండటంతో కాలువలు,జలాశయాల పక్కన ఆడుకునేందుకు వెళుతున్న చిన్నారులు భయంతో వణికిపోతున్నారు. స్థానిక ప్రజలు చూస్తుండగానే మూసీ కాలువ వద్ద ఓ మేకను మొసలి పట్టుకుని నీళ్లలోకి లాక్కెళ్ళింది.ఈ విషయాన్ని స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.తామేమీ చేయలేమని జూఅధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారని స్థానికులు చెప్పారు.జూ నంబరుకు ఫోన్ చేసినా లైన్ కలవడం లేదని వారు చెప్పారు.అయితే అత్తాపూర్ సమీపంలోని మూసీనదిలో గతంలోనూ పలుమార్లు మొసళ్ళు కనిపించాయని,ఇంకా చాలానే ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### మెమొరాండంను అందించిన భాజపా నేతలు




**ముస్తాబాద్,జూలై29(సూర్య రేఖ):** ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ లో భాజపా మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి పారిశుద్ధ్యంపై మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముస్తాబాద్ ను మురికిగా తయారుచేసి ఆ మురికినీ కొత్తగా ఎవరైనా అతిథులు వస్తే ఆ మురికిని పరిచయం చేస్తున్నారని మండిపడ్డారు.గత పాలనలో ఇప్పుడున్న పాలనలో ముస్తాబాద్ కు చేపల మార్కెట్ ఎటు పోయిందని,కూరగాయల మార్కెట్ ఎటు పోయాయని అన్నారు.డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్త చెదరాన్ని తొలగించకపోతే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతిని ముట్టడించి,పెద్ద ఎత్తున ఆందోళన లు చేపడుతామని ఈ సందర్భంగా అన్నారు.

### ప్రేమ పేరుతో యువతిపై అత్యాచారం.. బంధువు అరెస్ట్



**శంషాబాద్,జులై29(సూర్యరేఖ)** ప్రేమపేరుతో యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.శంషాబాద్ ఆర్జీఐ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం...కర్ణాటక రాష్ట్రంలోని ఉమ్నబాద్ ప్రాంతానికి చెందిన వీరయ్య కొన్ని రోజుల క్రితం తన బంధువైన డిగ్రీ చదువుతున్న యువతిని ఓ వివాహ వేడుకలో చూసిన బంధువు ఆమెపై మనసుపడ్డాడు.ఆమెపై మనసు పడ్డ వీరయ్య ప్రేమిస్తున్నానని నిత్యం వెంటపడి తనను ప్రేమించే విధంగా చేసుకున్నాడు.తనను ప్రేమిస్తుండడంతో యువతి అతనితో చనువుగా ఉండేది.ఇదే అదనుగా ఆమెను ఏకాంతంగా కలిసి మాట్లాడుకుందామని మాయమాటలు చెప్పి ఈనెల 22న శంషాబాద్ లోని ఓలాడ్జికి తీసుకెళ్లారు.అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో నివాసం ఉండే ఆ యువతి ప్రవర్తనలో తేడా రావడంతో కుటుంబ సభ్యులు అనుమానం వచ్చి నిలదీశారు.దీంతో ఆ యువతి జరిగిన విషయం కుటుంబ సభ్యులకు తెలిపింది.ఆదివారం శంషాబాద్ లోని ఆర్జీఐ పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపారు

# రామగిరి ఖిలాపై శ్రావణమాస సందడే సందడి





**ఆయుర్వేద మూలికలకు నిలయం రామగిరి ఖిలా.**
**రామగిరి దుర్గం లో చూడముచ్చటైన ప్రదేశాలు....**
**పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పర్యాటకుల కోరిక....**
**పురావస్తు కు నిలయం రామగిరి ఖిలా.**

శ్రావణమాసం వచ్చిందంటే ఖిల్లా పై శని సోమవారాల్లో సందడే సందడి ఉంటుంది. ప్రతి శ్రావణ మాసంలో మాత్రమే ఈ రామగిరి ఖిలాపై పర్యాటకులు వెళ్లి వస్తుంటారు. ఈ ఖిలాపై ఎన్నో కట్టడాలు మనకు దర్శనమిస్తాయి దీంతో ప్రతి శ్రావణమాసంలో లక్షల సంఖ్యలో పర్యాటకులు వచ్చి వెళ్లడం జరుగుతుంది. ఉమ్మడి కరీంనగర్ ప్రస్తుత పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రస్తుత రామగిరి మండలంలో బేగంపేట శివాలో గల రామగిరి ఖిలా చూడదగ్గ ప్రదేశాలకు నిలయంగా మారింది.

**దాని విశేషాలు ఇలా ఉన్నాయి.**

రామగిరి కి వెళ్లాలంటే పెద్దపల్లి నుండి మంథని కి వెళ్లే ప్రధాన రహదారి బేగంపేట క్రాస్ రోడ్డు నాగేపల్లి బస్టాండ్ వద్ద దిగి లోనికి వెళ్తే బేగంపేట గ్రామంలోని శివార్లలో మనకు రామగిరి కిల పైకి వెళ్ళవచ్చును.చారిత్రక ఆనవాళ్లకు సాక్ష్యంగా నిలు స్తూ.. అద్భుత కట్టడాలు.. శిల్ప కళలకు నిలయంగా ఉన్న రామగిరి ఖిల్లాపై శ్రావణమాసంలో సందడి మొదలైంది.. ప్రకృతి అందాలతో పర్యాటకులను ఆకర్షిస్తూ... ఆహ్లాదాన్ని పంచే ఖిల్లాకు ఆధ్యాత్మిక కేంద్రంగానూ గుర్తింపు ఉంది.. వందల ఏళ్ల చరిత్ర కలిగిన రామగిరి ఖిల్లాకు రాముడు నడియాడిన నేలగా పేరుంది... రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా మార్చాలనే డిమాండ్ ఎన్నో ఏళ్లుగా విని పిస్తున్నా.. ఆచరణలో మాత్రం అడుగు లు పడడం లేదు. అయితే ఏడాదిన్నర క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు జిల్లా అభివృద్ధి కోసం రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేయడంతో పర్యాటకులు, ఇక్కడిప్రజల్లో ఆశలు చిగురించాయి. ప్రస్తుత ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు.

**ప్రకృతి అందాలకు నిలయం..**

ప్రకృతి అందాలకు రామగిరి ఖిల్లా నిలయంగా ఉంది, చారిత్రాత్మక నేపథ్యం కలిగిన బిల్లాపై అద్భుత కట్టడాలు, కళా సంపద ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉంది. శ్రావణ మాసం మొదలు కావడంతో మరోసారి రామగిరి జిల్లా వై పు అందరి చూపు పడింది. ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి రమణీయ అందాలను ఆస్వాదించేందుకు ప్రకృతి ప్రేమికులు బిలాను సందర్శించేందుకు వస్తున్నారు. రామగిరి దుర్గంపై కాకతీయుల కాలం లో అపురూపమైన శిల్పకళలు, కట్టడాలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. రామగిరి ఖిల్లాపైశ్రావణ సందడిసమేతుడైన శ్రీరామచంద్రుడు లక్ష్మణు డు. ఆంజనేయుడితోపాటు వనవాస సమయంలో రామగిరి దుర్గంపై విడిడి చేసినట్లుగా దీంతో పర్యాటక కేంద్రం గానే కాకుండా ఆధ్యాత్మిక కేంద్రంగానూ రామగిరి జిల్లా ప్రసిద్ధి చెందింది. 200 రకాలకు పైగా వన మూలికలు లభించే బిల్లా ఆయుర్వేద వైద్యానికి మూల కేం ద్రంగా ఉంటుందని చరిత్ర చెబుతుంది.చారిత్రక నేపథ్యమిదే..!క్రీ.శ1 శతాబ్దంలో రామ గిరి కోటను నిర్మించారు. ఈ ప్రాంతాన్ని గౌతమిపుత్ర శాతకర్ణి పులోమావి పాలించినట్లు పెద్దబొంకూర్, గుంజపడుగు తవ్వ కాల్లో బయటపడిన ఆధారాలు తెలుపు తున్నాయి. చంద్రగుప్తుడు, బిందుసారు డు. అశోకుడు దుర్గాన్ని అభివృద్ధి చేశా రని చరిత్ర చెబుతుంది. క్రీ.శ 1158లో చాణక్య గుండ రాజును ఓడించి కాకతీ యులు రామగిరి దుర్గాన్ని స్వాధీనం చేసుకున్నారు. రామగిరి ఖిల్లాను ప్రతా పరుద్రుడు 1195 వరకు పాలించినట్లు చరిత్ర చెబుతోంది.ఖిల్లాలో నిర్మించిన ప్రవేశ ద్వారములుఓరుగల్లు మంత్రకూటముల శాసనాలు తెలియజేస్తున్నాయి. 1442 లో బహనీసుల్తాన్లు ఆక్రమించు కోగా, వారి నుంచి రెడ్డి రాజులు స్వాధీనం చేసుకుంటున్నట్లు ఆధారాలున్నాయి. 1595 లో మొగలాయిలు, 1606లో గోల్కొండ నవాబులు, తర్వాత మహ్మదీయులు నిజాం కాలం వరకు పాలించారు. కోటకు ఇరువైపులా 9 ఫిరంగులు, 40 తోపులుం డగా కాలక్రమేణా కేవలం ఒక్క ఫిరంగి మాత్రమే ఉంది.

**సంగీత నృత్యకళల ఆనవాళ్లు..**

పౌరాణికంగా కూడా రామగిరి ప్రత్యేక స్థానాన్ని సంపా దించుకుంది. శ్రీరామ చంద్రుడు వనవాసం సమయంలో ఖిలా పై తపస్సు చేసి శివలింగాన్ని ప్రతిష్టించి నట్లు పురాణా లు చెతున్నాయి. సీత సమేత రాముడు, హనుమాన్ విగ్రహం, నంది, శ్రీరాముడి విగ్రహం వద్ద వెయ్యి మంది తలదాచుకునేలా విశాల ప్రదేశం ఉంది. రాజుల పాలనలో రామగిరి ఖిల్లా పరిసర ప్రాంతానికి రామగిరి పట్టణం అనే పేరు వచ్చిందని, చుట్టు పక్కల గ్రా మాలు వాడలుగా ఉండి ఆస్థానంలో సంగీత నృత్య కళాకారులు ఉండే ప్రాం తాన్ని భోగం వాడ అనేవారని, కాల క్రమేణా బోగంపేటగా మారింది. కాకతీ యుల కాలంలో నిర్మించిన కోట శిల్ప కళా సంపదతో శోభిల్లుతుంది. శిల్పసాం స్కృతిక సంపదకు తార్కాణంగా నిలు స్తూ నిర్మిం చిన రాతి కట్టడాలు ఇప్పటికి నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయి.

**చూడాల్సిన ప్రదేశాలు..**

రామగిరి దుర్గంలో అంతర్భాగంలో సాలుకోట, సింహాల కోట, జంగకోట, ప్రతాపరుద్ర కోట, అశ్వశాలకోట, కొలు వశాల, మొఘల చరసాల, గజశాల, భజనశాల, సభాస్థలి వంటి వాటితోపాటు సీతమ్మ బావి, పసరు బావి, సీతమ్మ కొలను, రహస్యమార్గాలు, సొరంగాలు, ఫిరం టగులు తదితర ప్రదేశాలు పర్యా టకులను ఆకట్టుకు నేలా ఉంటాయి. వన వాస సమయంలో శ్రీ రాముడు రామ గిరిపై కొద్దిరోజులు కుటీరం ఏర్పరుచుకొని సీతాదేవి, లక్ష్మణులతో ఉన్నారని చరిత్ర చెబుతుంది. ఖిల్లా సీతా రామ లక్ష్మణులు సంచరించినట్లు చెబు తున్న ఆనవాళ్లు ఇప్పటికి చెక్కు చెదర కండా పర్యాటకులకు దర్శనమిస్తు న్నా యి. జిల్లాపై గల బండరాతిపై శ్రీరాముని పాదాలు సీతాదేవి స్నానమాచరించి న కొలనుతోపాటు శ్రీరాముడుతో సంచ రించిన ఆంజనేయస్వామి విగ్రహం కూడా నెలకొల్పబడి ఉంది.రామగిరి చరిత్రను వెలుగులోకి తెచ్చేం దుకు రచయితలు వ్యయ ప్రయాసల కోర్చి పుస్తక రూపం పుస్తక రూపంలో ప్రచురించారు. కాల్వశ్రీరాంపూర్ మండ లం మంగపేటకు చెందిన ఎర బాటి బాబురావు, కమానపూర్ మండలానికి చెందిన మాధవరావు, బలరాం దాసు లు, రామగిరి మహత్యం పేరుతో గ్రం దాన్ని రాశారు. అంతకుముందే చరిత్ర ను వెలికి తీసిన ఘనత బాల ప్రసాద్కు దక్కుతుంది. రామగిరి మండలంలోని రత్నాపూర్, బేగంపేట పరిధి లోని ఖిల్లావిశేషాలు ఇలా ఉన్నాయి..

**శ్రావణ మాసంలో సందడి..**

వర్షాకాలంలో పచ్చదనం పరుచుకోవ డంతో ప్రతి శ్రావణమాసంలో రామగిరి ఖిల్లాపై పర్యాటకుల సందడితో ఆహ్లా దకర వాతావరణం నెలకొంటుంది. శ్రా వణ మాసం ముగిసే ఆగస్టు 26 వరకు ప్రతి శని, సోమవారాలలో ఇక్కడ ఉత్స వాలు జరుగుతాయి. కాకతీయుల కాలం నాటి శిల్పకళా వైభవానికి తార్కాణంగా నిలుస్తున్న ఈ దుర్గం, ఆధ్యాత్మిక కేం దంగానూ భాసిల్లుతోంది. రామగిరి దుర్గంపై ప్రకృతి అందచందాల ను తిల కిస్తూ పర్యాటకులు మైమరచిపోతారు. ఆయుర్వేద వైద్యులు ఖిల్లాపై విలువైన వన మూలికలు సేకరిస్తారు. గత చరిత్ర వైభవానికి సజీవ సాక్ష్యమైన రామగిరి ఖిల్లా ప్రభుత్వం, పురావస్తు శాఖనిర్లక్ష్యం మూలంగా కళావిహీనమవుతోంది. ప్రా చీన సంస్కృతికి కళావైభ వానికి అద్దం పట్టిన ఇక్కడి కట్టడాలు కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికై నా కళాసంపద కనుమరుగు కాకుండా రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉంది.

**మంత్రి చొరవతో చిగురించిన ఆశలు...**

తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిన్నర క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చొరవ. తీసుకోవడంతో పర్యాటకుల్లో ఆశలు చిగురించాయి. రామగిరి ఖిల్లాను పర్యా టకకేంద్రంగా మార్చేందుకు రూ. 5 కోట్ల నిధులను గతంలో మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. ఈ నిధుల తోనైనా రామగిరి ఖిల్లా అభివృద్ధికి అడు గువడతాయనిపర్యాటకులు, ఈ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సిద్దిపేట జిల్లాలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి గడ్డం వివేక్

**సిద్దిపేట :** మంత్రి గడ్డం వివేక్ సిద్దిపేట జిల్లాలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా ఇన్చార్జి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగర్వాల్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మం వివేక్ వెంకటస్వామి కామెంట్స్:10 సంవత్సరాలుగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఎలా సేవచ్చేయాలనే అలోచించి ప్రజా ఉపయోగ కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. దానిలో ఒకటి కొత్త రేషన్ కార్డుల పంపిణీ.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందిస్తుంది సిద్దిపేట అర్బన్ మరియు రూరల్ మండలాలకు దాదాపు 10 వేల కార్డులు అందిస్తున్నాము. జిల్లా వ్యాప్తంగా పాత రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల చేర్పులు, మరియు కొత్త కార్డులు కలిపి 52 వేల మందికి అదనంగా లబ్ధి చేకూరుతుంది. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యంను లబ్ధిదారులు వాడలేదు కానీ పేద ప్రజలకు రుచికరమైన పౌష్టికహారం అందించాలినే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కారు రేషన్ కార్ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పథకం అమలు కోసం ఖర్చు చేసింది. సిద్దిపేట నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినాము. జిల్లాకు మొత్తం 10 వేల ఇండ్లకు పైగా మంజూరు చేసాము.క్యాబినెట్ మీటింగ్ లో సీఎం అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా , మరియు ఇండ నిర్మాణం వేగంగా పూర్తయ్యాల పరిరక్షించా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు కట్టెందుకు ప్రభుత్వం చర్య తీసుకుంది.సిద్దిపేట అభివృద్ధి కోసం అవుసరమైన నిధులు తీసుకొస్తా.అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిది జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా. జిల్లా కలెక్టర్ కె.హైమావతి కామెంట్స్:ఎన్నో సంవత్సరాలనుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం ఇప్పుడు అందిస్తుంది.

## పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ :** 18 నెలల కాలంలో హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు.వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా వసతి గృహ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్.పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిఎం ఉషా పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల నిధులతో మహిళా వసతి గృహము హాస్టల్ భవనం నిర్మాణం కి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటించిన సందర్భంగా బాలికలు హాస్టల్ వసతి లేక పడుతున్న ఇబ్బందులను గమనించి సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళానని అన్నారు. విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హాస్టల్ నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. 2005 సంవత్సరంలో అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ఏర్పాటు కోసం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. హాస్టల్ వసతి కారణంగా ఎక్కువమంది బాలికలు ఉన్నత చదువులు చదువుకుంటారని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.రెసిడెన్షియల్ విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామని అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ. నాగ పంచమి రోజు పీఎం ఉష పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల రూపాయలతో అగ్రహారం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బాలికల వద్ద గృహ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 నెలల కాలంలో ఈ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్థానిక నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ విలువలను బిఆర్ఎస్ పార్టీ దిగజార్చుతుంది

**షాద్ నగర్ :** బీజేపీ వంకర టింకర సమాధానాలు మానేసి బిసి బిల్లు ప్రవేశపెట్టాలి.పార్టీ మెప్పు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ని వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గు చేటని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ... మంచి సంస్కృతి కి, విలువలకు, పోరాటానికి నిలయమైన తెలంగాణ గడ్డ అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది మీ లాంటి వారి రౌడీ ఇజం చూడటానికి కాదన్నారు. బిఆర్ఎస్ అధికారం కోసం చేసే ఆకృత్యాలు ప్రజలకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుం దన్నారు. తెలం గాణ వచ్చింది ఒక్క పార్టీ వల్లనో కాదన్నారు. ఎందరో బలిధానాల ఫలితమే తెలంగాణ అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు చేసే ఆకృత్యలపై న్యాయపరంగా పోరాడతామన్నారు. బిసి కల కోసం 42% రిజర్వేషన్ పట్టుబట్టి ముఖ్యమంత్రి పోరాడుతున్నారు. బిల్లు చెయ్యాల్సిన బీజేపీ పార్టీ వంకరటింకార సమాదానలు చెబుతుందన్నారు. చేతనైతే పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు.

## ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ

**మాజీ మంత్రి, తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్ :** ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలుపై తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన బీసీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూ వస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున త్వరలోనే బీసీ ప్రతినిధుల బృందం రాష్ట్రపతిని కలవనుందని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. పారదర్శకత లేకుండా కులగణన జరిపి, హడావుడిగా అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లును పెట్టిందన్నారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగానే ఆర్డినెన్స్ తీసుకొస్తామనడం రాజ్యాంగ విరుద్ధం. 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే చట్టబద్ధత లభిస్తుందని అసెంబ్లీలో తాము స్పష్టం చేసినం. అమలు కాదని తెలిసే కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మభ్య పెడుతుందన్నారు.ఢిల్లీలో ధర్నా చేస్తామనడం కొత్త డ్రామాకు కాంగ్రెస్ కుట్ర. బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాము. మీ చేతుల్లోనే ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీలో 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయరు. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇచ్చి చిత్తశుద్ది నిరూపించుకోవాలి. వివిధ ప్రభుత్వ శాఖలలో కూడా బీసీలను అణచివేస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

## ఆగస్టు 2వ తేదీన నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా

**హైదరాబాద్ :** నిరుద్యోగులకు శుభవార్త. ఆగస్టు 2వ తేదీన నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు మెగా జాబ్ మేళా నిర్వాహకులు మన్నన్ ఖాన్ ఇంజినీర్ అధికారికంగా ప్రకటించారు. ఈ మెగా జాబ్ మేళాలో అనేక కంపెనీలో పాల్గొననున్నాయని తెలిపారు. ఫార్మా, హెల్త్, ఐటీ, ఎడ్యుకేషన్, బ్యాంక్ సెక్టార్లతో పాటు వివిధ రంగాలకు చెందిన కంపెనీలు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. వీటిలో కొన్ని కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోం సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిస రిగా పది, ఆపై తరగతులు ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. మెగా జాబ్ మేళాలో పాల్గొన దలచుకునే వారు మరిన్ని వివరాలకు 8374315052 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

## ఫామ్ ఆయిల్ పంటతో ఆర్థిక బలం

**మంత్రి తుమ్మల**

**వికారాబాద్ :** పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్రేపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాన్ టేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు మాట్లాడు తూ... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పనిచేస్తుందన్నారు. పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర లోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసా ను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతు బీమా, సన్న రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ యాస్మీన్ భాష, డిప్యూటీ డైరెక్టర్ నీరజ గాంధీ , జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సత్తార్, వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసీనదిలో ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికారులు

**హైదరాబాద్ :** మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్డులు నిర్మించి కిరాయికి ఇస్తున్నారు కబ్జాదారులు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించి అక్రమ వ్యాపారం చేస్తున్నారు ఆక్రమణ దారు తికారంసింగ్. అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్.5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్డులు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటున్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బోరు లోనుంచి డ్రైనేజీ వాటర్

**దుండిగల్ :** మల్లంపేట లోని మాదాసు రామచంద్రయ్య కాలనీలో గత కొన్ని రోజుల నుండి ప్రతి ఇంట్లో బోర్ లో నుండి డ్రైనేజ్ వాటర్ రావడంతో కాలనీవాసులు అస్వస్థకు గురి కావడం జరుగుతుంది. చిన్నపిల్లలకు వామిటింగ్స్, విరోచనాలు,కడుపునొప్పి ఆస్పత్రి పాలు అవుతున్న కూడా పలుమార్లు అధికారుల మరియు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోకపోవడంతో కాలనీవాసులు రోడ్ ఎక్కడం జరిగింది.

# బిజినెస్

# బంగారం స్వచ్ఛతను ఎలా గుర్తిస్తారు?

## భారతదేశంలో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం లేదా?



గత కొన్ని సంవత్సరాలుగా భారత దేశంలో ఈ-కామర్స్ కార్యకలాపాలు బలంగా పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ వేగంగా పెరుగుతోంది. ఈ రంగంలో కూడా ఆవిష్కరణలు ఉన్నాయి. భారతదేశ ఈ-కామర్స్ రంగం రాబోయే రోజుల్లో వేగంగా అభివృద్ధి చెందనుందని మెకిన్సే అండ్ కంపెనీ నివేదిక తెలిపింది. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగదారులలో 20 నుండి 25 శాతం మంది మాత్రమే ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు. ఇది నివేదిక ప్రకారం. అంటే 850 మిలియన్ల ఇంటర్నెట్ వినియోగదారులలో 200 మిలియన్ల కంటే తక్కువ మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు. అమెరికా, చైనా మొదలైన అభివృద్ధి చెందిన మార్కెట్లతో పోలిస్తే భారతదేశంలో ఈ-కామర్స్ ఇప్పటికీ తక్కువ స్థాయిలోనే ఉంది. ఆ దేశాలలో 85% కంటే ఎక్కువ మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తారు. భారతదేశంలో ఇది 20-25% మాత్రమే. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో ఈ-కామర్స్ కార్యకలాపాలు బలంగా పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ వేగంగా పెరుగుతోంది. ఈ రంగంలో కూడా ఆవిష్కరణలు ఉన్నాయి. మెకిన్సే నివేదిక వస్తువులను చాలా త్వరగా డెలివరీ చేసే క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల వృద్ధిని ప్రస్తావించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ మొత్తం రిటైల్ అమ్మకాలలో ఈ-కామర్స్ వాటా 7 నుండి 9 శాతం మాత్రమే. ఇది రాబోయే నాలుగు నుండి ఐదు సంవత్సరాలలో రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. 2030 నాటికి రిటైల్ అమ్మకాలలో ఈ-కామర్స్ వాటా 15 నుండి 17 శాతం ఉంటుందని అంచనా.

## రూ 12000 లక్షల కోట్ల చెల్లింపులు

డిజిటల్ చెల్లింపుల్లో భారత్ దూసుకెళ్తోంది. గత ఆరేళ్లలో (2019-20 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు) రూ.12,000 లక్షల కోట్లకు పైగా విలువైన 65,000 కోట్లకు పైగా డిజిటల్ చెల్లింపుల లావాదేవీలు జరిగాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు వెల్లడించారు. దేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత పెంచేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ), ఫిన్‌టెక్‌లు, బ్యాంక్‌లు, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సంబంధిత వర్గాలందరితో కలిసి పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న నగరాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్ము కశ్మీర్‌లో డిజిటల్ చెల్లింపుల స్వీకరణకు అవసరమైన మౌలిక వసతులను ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ 2021లో పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవల్‌పమెంట్ ఫండ్ (పీఐడీఎఫ్) ను ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. 2025 మే 31 నాటికి పీఐడీఎఫ్ ద్వారా 4.77 కోట్ల డిజిటల్ టచ్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రపంచంలో అతిపెద్ద చెల్లింపుల వ్యవస్థగా యూపీఐ కొవిడ్ సంక్షోభ సమయం నుంచి దేశంలో డిజిటల్ చెల్లింపులు ఊపందుకున్నాయి. పెద్ద నగరాల నుంచి పల్లెల వరకు అన్ని ప్రాంతాల్లోనూ డిజిటల్ చెల్లింపుల సాంకేతికత, మౌలిక వసతులు వేగంగా విస్తరించింది. దేశంలో చౌక డేటా సేవలతో స్మార్ట్‌ఫోన్ల వినియోగం అనూహ్యంగా పెరగడం ఈ విప్లవాత్మక మార్పునకు ప్రధాన చోదకంగా పనిచేసింది. ఎన్‌పీసీఐ అభివృద్ధి చేసిన యూనిఫైడ్ పేమెంట్ సిస్టమ్ (యూపీఐ) ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద రిటైల్ రియల్ టైమ్ చెల్లింపుల వ్యవస్థగా ఎదిగింది. ప్రపంచంలో అతిపెద్ద ఇంటర్ బ్యాంక్ పేమెంట్ సెటిల్‌మెంట్ ప్లాట్‌ఫామ్ వీసా రోజువారీ లావాదేవీల సంఖ్యకు చేరువలో ఉంది. గత నెల 2న యూపీఐ ద్వారా రికార్డు స్థాయిలో 65 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఎన్‌పీసీఐ డేటా ప్రకారం.. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో మహారాష్ట్రలో అత్యధిక యూపీఐ లావాదేవీలు జరగగా.. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.



ప్రజలు బంగారం కొనుగోలు చేసేటప్పుడు దాని నాణ్యతను గుర్తుంచుకోవాలి. వినియోగదారులు హాల్‌మార్క్ గుర్తును చూసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలి. హాల్‌మార్క్ అనేది బంగారంపై ప్రభుత్వ హామీ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌ని నిర్ణయిస్తుంది. బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ×ూా (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దీనిని స్వచ్ఛమైన బంగారం అని కూడా పిలుస్తారు. 24 క్యారెట్ల కంటే ఎక్కువ బంగారం రూపం లేదని మీరు తెలుసుకోవాలి. భారతదేశంలో బంగారం ధర ప్రతిరోజూ మారుతూ ఉంటుంది. కానీ ఇది బంగారం స్వచ్ఛమైన రూపం కాబట్టి, ఇది సహజంగా 22 క్యారెట్ లేదా 18 క్యారెట్ కంటే ఖరీదైనది. అయితే, ఇది పెట్టుబడి ప్రయోజనాల కోసం సరిపోతుంది. 22 క్యారెట్ బంగారం: ఇందులో రాగి, జింక్ వంటి ఇతర లోహాల 2 భాగాలతో కలిపి 22 భాగాల బంగారం ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంతో ఆభరణాలు తయారు చేయలేము కాబట్టి 22 క్యారెట్ల బంగారం ఆభరణాల తయారీకి అనుకూలంగా ఉంటుంది. ఈ క్యారెట్ బంగారాన్ని '916 బంగారం' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇందులో 91.67% స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. 18 క్యారెట్ బంగారం: ఇందులో 18 భాగాల బంగారం, 6 ఇతర లోహాలు ఉంటాయి. 18 క్యారెట్ బంగారం 75% బంగారానికి సమానం, మిగిలిన 25% జింక్, రాగి, నికెల్ మొదలైన ఇతర లోహాలను కలిగి ఉంటుంది. 18 క్యారెట్ల బంగారంలోని అదనపు లోహాలు 24 క్యారెట్, 22 క్యారెట్ల కంటే గట్టివి, మన్నికైనవి. 14 క్యారెట్ బంగారం: ఇది 58.3% బంగారం, 41.7% ఇతర లోహాలతో రూపొందించి ఉంటుంది. 18 క్యారెట్ల బంగారంతో పోలిస్తే 14 క్యారెట్ ఎక్కువ మన్నికైనది, చౌకైనది. 14 క్యారెట్ల బంగారు ఆభరణాలు రోజువారీ వినియోగానికి మంచివి. 18, 22 క్యారెట్ల బంగారం కంటే ధరించడానికి మరింత అనుకూలంగా ఉంటాయి. మీరు కొనుగోలు చేసే బంగారు ఆభరణాలలో ఎంత బంగారం ఉందో క్యారెట్ ద్వారా తెలుసుకోవడం చాలా సులభం. ఉదాహరణకు, మీరు 14 క్యారెట్ల బంగారంతో కూడిన ఉంగరాన్ని కొనుగోలు చేసినట్లయితే బంగారం స్వచ్ఛతను 0 నుండి 24 స్కేల్‌లో కొలుస్తారు కాబట్టి, 14ని 24తో భాగిస్తే మీకు 0.583 వస్తుంది. అంటే మీ 14 క్యారెట్ల బంగారు ఉంగరంలో 58.3% బంగారం ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం, 24 క్యారెట్ల బంగారం మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకునే ముందు, మీరు క్యారెట్ అంటే ఏమిటో తెలుసుకోవాలి. ఇది బంగారం స్వచ్ఛతను కొలవడానికి ఉపయోగించే పదం. క్యారెట్ విలువ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది. ఇది 0 నుండి 24 స్కేల్‌లో కొలుస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, 24 క్యారెట్ల బంగారం మీరు కొనుగోలు చేయగల స్వచ్ఛమైన బంగారం. రాగి, నికెల్, వెండి, పల్లాడియం వంటి ఇతర లోహాలు బంగారాన్ని బలోపేతం చేయడానికి మరియు ఆభరణాలను ఉత్పత్తి చేయడానికి జోడిస్తారు. అందువలన, క్యారెట్ అనేది ఇతర లోహాలు లేదా మిశ్రమాలకు బంగారం నిష్పత్తిని కూడా కొలమానం అని చెప్పవచ్చు.

# ఆర్బీఐకి తలనొప్పిగా మారిన ఈ భారీ డిపాజిట్లు!



మీ కుటుంబ సభ్యుడు లేదా మరణించిన బంధువు మిమ్మల్ని బ్యాంకు ఖాతాలో నామినీగా ప్రకటించినట్లయితే, మీరు చెలు ్లబాటు అయ్యే పత్రాలతో బ్యాంకులో జమ చేయని క్లెయిమ్ చేయని మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు భారత రిజర్వ్ బ్యాంక్ నియంత్రణలో ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు దేశంలోని రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం పనిచేస్తాయి. ఇటీవల సోమవారం పార్లమెంటుకు బ్యాంకులలో (ప్రైవేట్ బ్యాంకులతో సహా) ఉన్న మొత్తం అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు జూన్ 30, 2025 నాటికి రూ. 67,003 కోట్లకు చేరుకున్నాయని ఆర్బీఐ డేటా చెబుతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం, ఇందులో రూ.58,330.26 కోట్లు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉండగా, రూ.8,673.72 కోట్లు ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్ అయ్యాయి. దీనిని వీటిని ఎవరూ క్లెయిమ్ చేయలేదు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్రస్థానంలో ఉంది. రూ.19,329.92 కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయి. దీని తరువాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.6,910.67 కోట్లు, కెనరా బ్యాంక్ రూ.6,278.14 కోట్లు ఉన్నాయి. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు. ప్రైవేట్ బ్యాంకుల్లో, ఐసిఐసిఐ బ్యాంక్ అత్యధికంగా రూ.2,063.45 కోట్ల అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌లను కలిగి ఉంది. దీని తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రూ.1,609.56 కోట్లకు క్లెయిమ్‌దారులు లేరు. అలాగే యాక్సిస్ బ్యాంక్ రూ.1,360.16 కోట్లకు క్లెయిమ్‌దారులు లేరు. మీ కుటుంబ సభ్యుడు లేదా మరణించిన బంధువు మిమ్మల్ని బ్యాంకు ఖాతాలో నామినీగా ప్రకటించినట్లయితే, మీరు చెల్లుబాటు అయ్యే పత్రాలతో బ్యాంకులో జమ చేయని క్లెయిమ్ చేయని మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. కొన్ని పత్రాలను పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ క్లెయిమ్ చేయని మొత్తాన్ని మీ ఖాతాకు బదిలీ చేస్తుంది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ, ప్రస్తుతానికి ప్రభుత్వం ఏ వర్చువల్ డిజిటల్ ఆస్తిను సాధారణ ఆర్థిక మార్కెట్లో చేర్చడానికి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌ను ప్రవేశపెట్టే ప్రణాళికలు లేవని అన్నారు. వినియోగదారులు, హోల్డర్లు, వ్యాపారులను రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక, ఆర్థిక, కార్యాచరణ, చట్టపరమైన, భద్రతా ప్రమాదాల వంటి నష్టాల గురించి హెచ్చరించిందని ఆయన అన్నారు.

# స్పోర్ట్స్

# బెంగళూరులో దులీప్ ట్రోఫీ.. నాగ్‌పూర్‌లో ఇరానీ కప్!



దేశవాళీ క్రికెట్ పండుగకు మరో ఇరవై రోజుల్లో తెరలేవనుంది. ఆగస్టు చివరి వారంలో బెంగళూరు వేదికగా దులీప్ ట్రోఫీతో డొమెస్టిక్ సీజన్ 2025-26 ప్రారంభం కానుంది. ఆ వెంటనే టీ20 ఫార్మాట్లో జరుగబోయే ఇరానీ కప్ మ్యాచ్‌లకు నాగ్‌పూర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి టీమిండియా స్టార్ తిలక్ వర్మ సారథిగా తన తడాఖా చూపించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇంటర్ జోన్ ఫార్మాట్లో జరుగనున్న దులీప్ ట్రోఫీలో తిలక్ సౌత్ జోన్ జట్టును నడిపించనున్నాడు. దులీప్ ట్రోఫీ ఇంటర్ జోన్ ఫార్మాట్లో జరుగనున్న దులీప్ ట్రోఫీఆగస్టు 18న మొదలై సెప్టెంబర్ 15న ముగుస్తుంది. బీసీసీఐ కొత్తగా నిర్మించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. టైటిల్ కోసం ఆరుజట్లు కాచుకొని ఉన్నాయి. సౌత్ జోన్, సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఉత్తర జోన్, తూర్పు జోన్, ఈశాన్య జోన్ టీమ్స్ తలపడనున్నాయి. వీటిలో సౌత్, వెస్ట్ జోన్ జట్లు నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. ఆగస్ట్ 28నార్త్, ఈస్ట్ మధ్య ఆగస్టు 31న సెంట్రల్, ఈశాన్య జోన్ల మధ్య క్వార్టర్ ఫైనల్ ఫైట్ జరుగనుంది. సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకూ సెమీఫైనల్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 11న జరిగే ఫైనల్‌తో టైటిల్ విజేత ఎవరో తేలిపోనుంది.

**కరుణ్ ఏ జట్టుకు**

దులీప్ ట్రోఫీ తర్వాత నాగ్‌పూర్ వేదికగా ఇరానీకప్ జరుగనుంది. గత సీజన్ రంజీ విజేత విదర్భ, రెస్ట్ ఆఫ్ ఇండియాను ఢీకొననుంది. అయితే.. నిరుడు విదర్భ తరఫున పరుగుల వరద పారించిన కరుణ్ నాయర్ ఈసారి ఆడతాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. ఈమధ్యే అతడు సొంత జట్టు కర్నాటకకు మారాడు. కానీ, సౌత్ జోన్ సెలెక్టర్లు మాత్రం కరుణ్‌ను దులీప్ ట్రోఫీ స్క్వాడ్‌లోకి తీసుకోలేదు. దాంతో, ఈ స్టార్ ప్లేయర్ ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో ఆడడంపై అనిశ్చితి నెలకొంది. మరో విషయం.. యువ పేసర్ రసిక్ దార్ సలాం జమ్ముకశ్మీర్ జట్టును వీడాడు. బోర్డు నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ రావడంతో ఈ స్పీడ్‌స్టర్ బరోడాకు మారాడు. ఇప్పటికే ఐపీఎల్ స్టార్ జితేశ్ శర్మ సైతం బరోడాకు ఆడేందుకు సిద్ధమయ్యాడు.

## న్యూజిలాండ్ జట్టుకు కొత్త కెప్టెన్



రేపటి నుంచి (జులై 30) జింబాబ్వేతో ప్రారంభం కాబోయే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు న్యూజిలాండ్ జట్టుకు భారీ షాక్ తగిలింది. భుజం గాయం కారణంగా ఆ జట్టు కెప్టెన్ టామ్ లాథమ్ తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. లాథమ్ గైర్హాజరీలో మిచెల్ సాంట్నర్ న్యూజిలాండ్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. సాంట్నర్ న్యూజిలాండ్ టెస్ట్ జట్టుకు 32వ కెప్టెన్ అవుతాడు. లాథమ్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఓ టీ20 మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు. జింబాబ్వేతో తొలి టెస్ట్ సమయానికి లాథమ్ పూర్తిగా కోలుకోకపోవడంతో అతనికి ప్రత్యామ్నాయంగా సాంట్నర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. సాంట్నర్ ఇటీవల జింబాబ్వేలోనే జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్‌ను విజేతగా నిలిపాడు. ఈ టోర్నీ మొత్తంలో అజేయ జట్టుగా నిలిచిన న్యూజిలాండ్.. ఫైనల్లో సౌతాఫ్రికాతో జరిగిన క్లోజ్ ఫైట్‌లో 3 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ టోర్నీలో ఫైనల్ సహా అన్ని మ్యాచ్‌ల్లో రాణించిన మ్యాట్ హెన్రీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ అవార్డులు దక్కాయి.

జింబాబ్వే వర్సెస్ న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ షెడ్యూల్..

జులై 30 నుంచి ఆగస్ట్ 3- తొలి టెస్ట్ (బులవాయో)

ఆగస్ట్ 7 నుంచి 11- రెండో టెస్ట్ (బులవాయో)

**జింబాబ్వేతో టెస్ట్ సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు..**

హెన్రీ నికోల్స్, విల్ యంగ్, రచిన్ రవీంద్ర, మైఖేల్ బ్రేస్‌వెల్, నాథన్ స్మిత్, మిచెల్ సాంట్నర్, డారిల్ మిచెల్, డెవాన్ కాన్వే, టామ్ బ్లండెల్, విలియమ్ ఓరూర్కే, అజాజ్ పటేల్, జేకబ్ డఫీ, మాథ్యూ ఫిషర్, మ్యాట్ హెన్రీ

## ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో.. ఓవల్ పిచ్ క్యూరేటర్‌పై ఫైరైన గంభీర్



భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్‌కు వేదికైన కెన్నింగ్టన్ ఓవల్ మైదానంలో ఇవాళ (జులై 29) ఘర్షణాత్మక వాతావరణం? చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్‌పై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తినట్లు సమాచారం. ఫోర్టిస్‌పై గంభీర్ ఫైరవడానికి గల అసలు కారణాలు తెలియనప్పటికీ.. పిచ్ ప్రిపరేషన్ విషయంలో వాగ్వాదం తలెత్తినట్లు సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతున్న వీడియోల ద్వారా తెలుస్తుంది. పిచ్‌పై అతిగా పచ్చిక అమర్చడాన్ని గంభీర్ వ్యతిరేకించినట్లు సమాచారం. ఈ విషయమై గంభీర్ ఫోర్టిస్‌ను సంప్రదించగా తలబిరుసుగా సమాధానం చెప్పాడట. దీంతో చిర్రెత్తిపోయిన గంభీర్ ఫోర్టిస్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డాడని సమాచారం. ఓ దశలో ఫోర్టిస్ గంభీర్‌పై ఫిర్యాదుకు ధమ్కీ ఇచ్చాడని.. ఇందుకు ప్రతిగా గంభీర్ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అని అన్నాడని సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతుంది. గంభీర్ ఫోర్టిస్‌పై ఫైరవుతున్న వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతుంది. వీడెవడో పోయి పోయి గంభీర్‌తో పెట్టుకున్నాడంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. గంభీర్ ముక్కోపి అన్న విషయం తెలిసిందే. అతనికి కోపం వస్తే తనా మనా అని చూడడు. ఇది గతంలో చాలా సందర్భాల్లో చూశాం. 2024 ఐపీఎల్ సందర్భంగా గంభీర్ విరాట్ కోహ్లి లాంటి దిగ్గజ ఆటగాడిని కూడా వదిలిపెట్టలేదు. కాగా, భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్ కోసం ఓవల్ మైదానంలో దట్టమైన పచ్చికతో పిచ్‌ను తయారు చేసినట్లు తెలుస్తుంది. దీని వల్ల ఇంగ్లండ్ పేసర్లకు అదనపు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. ఇందుకే గంభీర్ క్యూరేటర్‌తో గొడవ పడి ఉండవచ్చు. ఇదిలా ఉంటే, ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకపడి ఉన్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో మొదటి, మూడు టెస్ట్‌లు ఇంగ్లండ్ గెలువగా.. భారత్ రెండో టెస్ట్‌లో విజయం సాధించింది. తాజాగా జరిగిన నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఆ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు వీరోచితంగా పోరాడి ఇంగ్లండ్ గెలుపును అడ్డుకున్నారు. జులై 31 నుంచి ఐదో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సిరీస్ సమం అవుతుంది. ఇంగ్లండ్ గెలిచినా లేదా డ్రా అయినా సిరీస్ వారి వశమే అవుతుంది.

# నైట్ షెడ్యూల్ టైం..


## రాంచరణ్ పెద్ది షూటింగ్ ఇప్పుడెక్కడ జరుగుతుందో తెలుసా..?

ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ నటిస్తోన్న చిత్రం పెద్ది పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది షూటింగ్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం నైట్ (రాత్రిపూట) షూటింగ్ కొనసాగుతుంది. రామోజీఫిలింసిటీలో రాంచరణ్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఈ షెడ్యూల్‌లో జాన్వీకపూర్, రాంచరణ్‌పై వచ్చే పాటను కూడా షూట్ చేయనున్నారట. త్వరలోనే షూటింగ్‌కు సంబంధించి మరిన్ని వివరాలపై క్లారిటీ రానుందని తెలుస్తోంది. పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. శంకర్ డైరెక్షన్‌లో వచ్చిన గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో ఉప్పెన డైరెక్టర్‌తో ఈ సారి ఎలాగైనా మంచి హిట్టుకొట్టాలని చూస్తున్నాడు.



# ఫ్యాషన్‌షోలో తళుక్కుమన్న జాన్వీ కపూర్






# భయపెట్టిస్తోన్న ప్రభాస్ తాత

గ్లోబల్ స్టార్ ప్రభాస్ టాలీవుడ్ దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబారు భామ మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్‌గా ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నారు. కాగా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంలో సంజయ్ దత్ ప్రభాస్ తాత పాత్రలో నటిస్తున్నాడు. మున్నాభాయ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ రాజాసాబ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజూ బాబా పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇవ్వడం పక్కా అని క్లారిటీ ఇచ్చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ మోషన్ పోస్టర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే.



# ప్రభాస్ మనసు గెలుచుకున్న మహావతార్ నరసింహ..

## పవర్ ఫుల్ విజన్ అంటూ కామెంట్

హరిహర వీరమల్లు చిత్రం రిలీజ్ అయిన తర్వాతి రోజు సైలెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి కేవలం మౌత్ టాక్‌తో భారీ కలెక్షన్స్ సాధిస్తున్న చిత్రం మహావతార్ నరసింహ. 50 ఏళ్ల క్రితం వచ్చిన క్లాసిక్ మూవీ “భక్త ప్రహ్లాద” తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. శ్రీ మహావిష్ణువు భక్తుడైన ప్రహ్లాదుని జీవితం ఆధారంగా రూపొందిన ఆ చిత్రం, అప్పట్లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఎస్వీ రంగారావు హిరణ్యకశిపుడిగా, అంజలీదేవి ప్రహ్లాదుని తల్లిగా, తరుణ్ మదర్ రోజారమణి ప్రహ్లాదుడిగా నటించిన ఈ చిత్రానికి చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వం వహించారు. మెయ్యప్పన్ నిర్మించిన ఈ చిత్రం ప్రహ్లాధుడి కథకు సినిమాటిక్ రిఫరెన్స్‌గా నిలిచిపోయింది. అయితే, ఇప్పుడు ఆ గొప్ప కథను ఆధునిక సాంకేతికతతో, అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది హొంబలే ఫిల్మ్స్. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా పదేళ్లపాటు వరుసగా సినిమాలు చేయనున్న నేపథ్యంలో మరో నిర్మాణ సంస్థ క్లీమ్ ప్రొడక్షన్స్ తో చేతులు కలిపింది హొంబలే. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తొలి చిత్రం మహావతార్ నరసింహ కాగా, ఇది బాక్సాఫీస్ దగ్గర వసూళ్లు వర్షం కురిపిస్తుంది. ఈ 3%ణ% యానిమేషన్ మూవీలో మొదటి నలభై నిమిషాలు, చివరి అరగంట భారీ ఎమోషనల్ హైలైట్‌గా నిలుస్తున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. థియేటర్లలో ఈలలు, కేకలతో సందడి మామూలుగా లేదంటూ రివ్యూస్ వెల్లువెత్తుతున్నాయి. సినిమా లోని గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ ప్రపంచ స్థాయిలో ఉందన్న ప్రశంసలు వినిపిస్తున్నాయి. పురాణాలను ఆధునిక తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పే ప్రయత్నంగా ఈ మూవీ నిలుస్తోంది. తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన ప్రభాస్ మూవీపై ప్రశంసల జల్లు కురిపించారు. పవర్ ఫుల్ విజన్‌తో మహావతార నరసింహ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన హొంబలే ఫిల్మ్ కి శుభాకాంక్షలు. సినిమా చాలా బాగుంది.యాక్షన్ సన్నివేశాలు, యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన సన్నివేశాలు అద్భుతం. దర్శకుడు అశ్విన్ కుమార్, చిత్ర బృందానికి నా అభినందనలు అని పేర్కొన్నారు. ప్రభాస్ ఈ సినిమాపై తన అభిప్రాయం వ్యక్తం చేసినందుకు హొంబలే చిత్రబృందం కృతజ్ఞతలు తెలియజేసింది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,